

2వ పేజీలో...

## నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 29, జనవరి 2026 16 పేజీలు



2వ పేజీలో...

# కళ్ల ముందే.. కబ్జా

## కనుచూపుమేరలో కానరాని అధికార గణం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమించుకొని నిలువ నీడ ఏర్పాటు చేసుకుంటే గంటల వ్యవధిలో రెవెన్యూ యంత్రాంగం కూల్చి వెతలకు పాల్పడు తున్నారు.. అదే ప్రభుత్వ భూమిని పెద్దోళ్ళు ఆక్రమించుకుంటే మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంది. కాసుల కోసం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసే కొందరు రియల్టర్లకు కొమ్ముకాస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రఘునాద పాలెం మండలంలో వేలకోట్ల విలువైన వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. దశాబ్దాల నుంచి కొందరు రియల్టర్లు అధికార పార్టీ నేతలను మచ్చిక చేసుకుని అందిన కాడికి దోచేసుకుంటున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా హడావుడి చేసి తమ జేబులు నింపుకోవడం రెవెన్యూ యంత్రాంగానికి రివాజుగా మారింది.

**అందిన కాడికి దోచుకో... ఆమ్యామ్యాలు ఇచ్చుకో**

**రెవెన్యూ మంత్రి ఇలాఖాలో కబ్జారాయులకు సలాం**

రఘునాథ పాలెం మండలం కోయచిలక రెవెన్యూ పరిధిలోని 192 సర్వే నెంబర్‌లో సుమారు 260 ఎకరాల ప్రభుత్వ భూమి రికార్డుల్లో నమోదయి ఉంది. కానీ ఏనాడు రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూముల వైపు




2వ పేజీలో...

## ఏదులాపురంపై.. పొంగులేటి ఫోకస్..

**18 మందితో తొలి జాబితా విడుదల..**

**బీఆర్ఎస్,సీపీఎం కలిసి పోటీ..**

**కాంగ్రెస్తో సీపీఐ కలిసినా..?**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :** మండల పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల్లో చిత్ర విచిత్రమైన రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా అని అనిపిస్తుంది. ఊరంతా ఒకదారి అయితే ఉరిమి కట్టె ది మరోదారి అన్నట్లుగా రాజకీయ పార్టీల తీరుతెన్నులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాలలో

## గ్రామ కంఠం గుటకాయ స్వాహా

**రూ.30 కోట్ల ప్రజల ఆస్తి హాంఫట్**

**115 ఎకరాల కబ్జా**

**అధికారుల అండతోనే అవినీతి**

**చర్యలకు ఉపక్రమించిన యంత్రాంగం**

సత్తుపల్లి/ప్రభాతవార్త ఒకటా రెండా ఏకంగా రూ.30కోట్ల ఖరీదైన గ్రామ కంఠం భూమిని నిలువునా కాజేశారు. వేంసూరు మండలంలోని కుంచపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ఈ దోపిడీ జరిగింది. ఇక్కడి పలు సర్వే నెంబర్లలో 163.10 ఎకరాల



2వ పేజీలో...

## మట్టినిసైతం వదలని ఘనుడు

**అక్రమ సంపాదనకే మొగ్గు చూపుతున్న వైనం...**

**కేటీపీఎస్ ఫ్లైయాష్ కరకట్ట పునర్నిర్మాణం...**

**అనుమతులు లేని మట్టి దోపిడీ....**

**అధికారుల అండదండలు పుష్కలం...**

పాల్వంచ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త సాధారణంగా మనం ఏ వస్తువు కొనుగోలు చేసిన అసలు కంటే కొసరు పైన ఎక్కువ మక్కువ ఉంటుంది... ఎందుకంటే ప్రతి ఒక్కరం అలా అలవాటు పడ్డారు. అయితే ఇక్కడ జరుగుతున్న



2వ పేజీలో...

# కళ్ళముందే కబ్జా

**(మొదటి పేజీ తరువాయి..)**

కన్నెత్తి చూడకపోవడంతో ఎవరికివారు అందిన కాడికి దోచేసుకుంటున్నారు. తాజాగా శ్రీనిధి రియల్ ఎస్టేట్ వెంచర్ ఆధ్వర్యంలో నక్షత్ర టౌన్ షిప్‌కు అంకురార్పణ చేశారు. రెండువైపులా పట్టా భూముల్లో లే అవుట్ చేసి మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి రెండు వెంచర్ లకు అనుసంధానించి ప్రదాన రహదారికి అనుకొని ఉన్న వెంచర్ గా చెపుతూ ప్రజలను వంచిస్తున్నారు. 2023 ఎన్నికల సమయంలో సాక్షాత్తు ఆనాటి కాంగ్రెస్ అభ్యర్థులు ప్రస్తుత మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గజం ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమణకు అవకాశం ఇవ్వబోమని పేర్కొన్నారు. కానీ అదే రెవెన్యూ శాఖ మంత్రి ఇలాకాలో తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గమైన ఖమ్మంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని రియల్టర్లు కబ్జా చేసినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫిర్యాదు అందగానే వెంటనే స్పందించి సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయాల్సిన రెవెన్యూ అధికారులు మూటల చాటున గోల్మాల్ చేస్తున్నట్లుగా స్పష్టం అవుతున్నది. ఇదే ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రకాష్ నగర్‌లో ప్రభుత్వ భూమిలో ఇండ్లు కట్టుకున్న పేదల నివాస గృహాలను నిర్దాక్షిణ్యంగా తొలగించిన రెవెన్యూ అధికారులకు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా ఆ వైపు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ప్రభుత్వ భూమి కబ్జా కావడం వల్లనే రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ భూములను కాపాడుతామంటూ మంత్రులు చెబుతున్న మాటలకు, రెవెన్యూ అధికారుల చేష్టలకు పొంతన లేకుండా పోతుంది.

**ప్రజలను మోసం చేసే రియల్ ఎస్టేట్ సంస్థలకు కొమ్ము కాసేది ఎవరు..?**

నక్షత్ర టౌన్ షిప్ బ్రోచర్లో సుమారు 35 నుండి 45 ఎకరాల భూమిలో ప్లాట్లు చేశామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టా భూమిలో ప్లాట్లు చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ యాజమాన్యం రెండు కిలోమీటర్ దూరం నుంచి వెంచర్‌కు రావాల్సి ఉన్నది. కానీ అవన్నీ కమ్మేసిన యాజమాన్యం ప్రభుత్వ భూమిలో అడ్డదారిలో ప్రజలను మోసం చేస్తున్నారు. ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేయండి అంటూ ప్రచారం నిర్వహిస్తున్నా రియల్టర్ల మోసాలకు సామాన్యులు బలవుతున్నారు .రియల్ ఎస్టేట్ వ్యాపారుల అందమైన బ్రోచర్లు, మాయ చేసే మార్కెటింగ్ మాయజాలంలో సామాన్యులు సమిధలుగా మారుతున్నారు. కేవలం తమ వ్యాపార లావాపేక్ష కోసం ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్ పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో అర్థం కాని ప్రశ్న. ప్రజలు మోసపోయిన తర్వాత అధికారులు స్పందిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రియల్టర్ల కబ్జాను ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో కోట్ల విలువైన భూములు ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో ప్లాట్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం నక్షత్ర టౌన్ షిప్ ఆక్రమించుకున్న 10 కోట్ల విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే కోట్ల విలువైన ప్రభుత్వ భూములకు ఎసరు పెట్టేందుకు రియల్టర్లు సిద్ధమయ్యే ప్రమాదం ఉన్నది.

# ఏదులాపురంపై పొంగులేటి పోకస్..

**(మొదటి పేజీ తరువాయి..)**

కాంగ్రెస్,సిపిఐ పార్టీలు కలిసి పోటీ చేస్తుండగా ఏదులాపురం మున్సిపాలిటీలో మాత్రం ఢీ అంటే ఢీ అనే చందంగా ఉండే అవకాశాలు కనిపించడం విశేషం. మరోవైపు అధికార పార్టీ ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్, సీపీఎంతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఆ రెండు పార్టీల మధ్య ప్రాథమికంగా చర్చలు జరగడం ఏ వార్డులో ఏ పార్టీ పోటీ చేయాలనేది నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొత్తం 32 వార్డులలో బిఆర్ఎస్ 21, సిపిఎం 11 వార్డులలో పోటీ చేసేలా ఇరు పార్టీలు ఒక అంగీకారానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం . ఈ రెండు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది.అయితే స్థానిక శాసనసభ్యుడు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పలుమార్లు సర్వేలు నిర్వహించి ఆ సర్వే నివేదికల ఆధారంగా గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తున్నారు. సీనియర్ నాయకుల అభిప్రాయాలను,కొత్తగా పార్టీలో చేరిన వారి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారనేది స్పష్టం అవుతుంది. ఎందుకంటే 32 వార్డులలో గత 15 రోజుల నుండి వార్డుల వారిగా పార్టీ ఇన్చార్జిలను నియమించి ఏ అభ్యర్థి అయితే గెలుస్తాడో వారి జాబితాను మంత్రి పొంగులేటి తెప్పించుకొని పరిశీలన చేశారు. ఆ దరిమిలా మంగళవారం అర్ధరాత్రి 18 వార్డులకు అభ్యర్థులను నిర్ణయిస్తూ మొదటి జాబితాను విడుదల చేశారు. దీంతో అభ్యర్థుల ఎంపికలో పొంగులేటి ఎంత జాగ్రత్తగా వ్యవహరించారో అర్థమవుతుంది. మొదటిదప విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో మొదటి నుండి కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేసిన వారితోపాటు ఇతర పార్టీల నుండి చేరిన బలమైన అభ్యర్థులకు ఎంపిక చేశారు. ఇది ఇలా ఉండగా సిపిఐ పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై ఆ పార్టీలోని కార్యకర్తలే గందరగోళానికి గురవుతున్నారు. రెండు రోజుల క్రితం తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోమని సింగిల్‌గానే ఏదులాపురం మున్సిపాలిటీలో పోటీ చేస్తామని ఆ పార్టీ నాయకులు మోలానా,దండి సురేష్‌లు వెల్లడించారు.. కానీ బుధవారం కాంగ్రెస్ నాయకులతో సిపిఐ నాయకులు మరొక మారు చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. సిపిఐ పార్టీ తమతో పొత్తు పెట్టుకుంటుందనే ఉద్దేశంతోనే ఆ పార్టీ కోరుకున్న వార్డులలో మంత్రి పొంగులేటి కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించలేదని తెలుస్తుంది. నామినేషన్ దాఖలకు ఈరోజు రేపు మాత్రమే అవకాశం ఉన్నందున ఈరోజు సాయంత్రం లోగా పొత్తులపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది..

తొలి రోజు ఒక నామినేషన్ దాఖలు..

ఏదులాపురం మున్సిపాలిటీలో నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలు స్వీకరించేలా మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవరిని లోపలికి అనుమతించకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సిబ్బందిని నియమించారు. మరోవైపు తొలిరోజు ఏదులాపురం మున్సిపాలిటీకి రెండు నామినేషన్లు దాఖలైయ్యాయి. 23వ వార్డుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన అనిత నామినేషన్ దాఖలు చేశారు. అంతే కాకుండా 31వ వార్డుకు సీపీఎం పార్టీకి చెందిన ఊరిడి హైమావతి నామినేషన్ దాఖలు చేశారు.

# మట్టినిసైతం వదలని ఘనుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

విషయం కూడా అదే అని చెప్పక తప్పదు... ఎందుకంటే టెండర్ దక్కించుకున్నది ఒక పని కోసం అయితే అందులో మరొక లాభం సదరు కాంట్రాక్టర్ కి చేకూరుతుంది. తాను టెండర్ తగ్గించుకున్న పని కంటే కొసరుగా వచ్చిన పనిలోనే ఎక్కువ ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దర్జాగా అందరి కళ్ళముందే దోచుకొని పోతున్నాడు. కేటీపీఎస్ ఫ్లైయాష్ చుట్టు కరకట్ట పునర్నిర్మాణం కోసం టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడు పనులు జరుగుతున్న సమయంలో అక్కడ ఉన్న మట్టిని దర్జాగా అనుకుంటున్నాడు. ఇదంతా తెలిసినా కానీ సదరు అధికారులు మౌనం వహిం చడంపై ఇతర కాంట్రాక్టర్లు ఆరోపణలు చేస్తున్నారు.

తెలంగాణలోని 65 ఏళ్ల చరిత్ర కలిగిన కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) రాష్ట్ర విద్యుత్ హబ్గా పేరుగాంచినప్పటికీ, దాని ఫ్లైయాష్ నిల్వ చెరువు కర కట్టల పునర్నిర్మాణ పనుల్లో అనుమతులు లేకుండా అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రాంత పర్యావరణ వ్యవ స్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ కార్యకలాపాలు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఫ్లైయాష్ సంక్షోభం ప్రభావిత గ్రామాల కష్టాలు:**

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ రాష్ట్రానికి 70 శాతం విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ, విద్యుత్ ఉత్పాదనలో ఏర్పడే ప్రమాదకరమైన ఫ్లైయాష్ నిల్వ చరువులు నిండిపోయి,ప్రభావిత ప్రాంతాలైన కొత్త సూరారం, పాత సూరారం,పాండురంగాపురం గ్రామా లను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తున్నాయి.గాలి దుమ్ము తో కలిసి వచ్చే ఫ్లైయాష్ గ్రామాలలో విపరీతమైన ఆరోగ్య, పర్యావరణ సమస్యలను సృష్టిస్తోంది.

**పునర్నిర్మాణ పేరిట అక్రమ మట్టి దోపిడీ:**

ఈ సమస్యను పరిష్కరించడానికి పవర్ స్టేషన్ 5 !! 6 ప్లాంట్ల ఫ్లైయాష్ నిల్వ చెరువు కట్టల పునర్నిర్మాణం కోసం ఒక ప్రముఖ కాంట్రాక్టర్కు పని అప్పగించింది. అయితే,ఈ పనులు నిబంధనలను ఉల్లంఘిస్తూ,అనుమతులు లేకుండా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కరకట్ట ఎత్తు పెంచడానికి అవసరమైన మట్టి, ఇసుక,గ్రానెట్ కంకర నిర్మాణ సామగ్రిని అనుమతులు లేకుండా సేకరిస్తున్నారు.రెండు 220 మిషన్లు,పది ట్రిప్పర్ లారీలతో బండరాళ్ళను డ్రిలింగ్ చేస్తూ విపరీతమైన మట్టి తోలకాలు నిర్వహిస్తున్నారు. కొత్త సూరారం ప్రాంతానికి ఆనుకున్న చెరువు కట్ట ఎత్తు పెంచే పనులు గుట్టు చప్పుడు లేకుండా నిర్వహించడం వల్ల ప్రాంత ప్రజల జీవితాలు దెబ్బతింటున్నాయి.

**అధికారుల ప్రతిస్పందన: అనుమతులు ఇవ్వలేదు పాల్వంచ మండల తహసీల్దార్ ధారా ప్రసాద్**

తన మండల పరిధిలో కేటీపీఎస్ యాజమాన్యానికి లేదా కాంట్రాక్టర్కు ఎటువంటి మట్టి తోలకాల అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.ఈ ప్రకటన, పవర్ స్టేషన్ ప్రాంతంలో జరుగుతున్న పనులు చట్టబద్ధమైన అనుమతులతోనేనా లేక నియమాలను ఉల్లంఘిస్తున్నాయా అనే ప్రశ్నలను ఎత్తుతోంది.

**పర్యావరణ ప్రమాదం,ప్రజా ఆవేదన:**

ప్రభావిత ప్రాంత గ్రామాల ప్రజల ఆరోగ్యం, భద్ర తా నియమాలను పాటించకుండా నిర్వహించబ డుతు న్న ఈ కార్యకలాపాలు చుట్టుపక్కల ప్రాంతాల పర్యా వరణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రాంతీ య జీవవైవిధ్యం రక్షణ వంటి అంశాలు ప్రమా దంలో పడే అవకాశం ఉంది.ప్రజలు,పర్యావరణవేత్తలు ఈ విషయంలో అవగాహన కలిగి,సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది.స్థానిక పరిపాలన, పర్యావరణ శాఖ,థర్మల్ పవర్ స్టేషన్ అధి కారులు ఈ విషయాన్ని తక్షణం పరిశీలించి, అవ సరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ ఉత్పాదనలో కీలక పాత్ర పోషిస్తున్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్,దాని ఫ్లైయాష్ నిర్వహణలో పర్యావరణ,నియమావళి ప్రమాదాలను ఎదుర్కొంటోంది.ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యం,పర్యావరణ సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వకుండా నిర్వహించబడుతున్న పునర్నిర్మాణ పనులు పెద్ద ఎత్తున పరిశీలన అవసరమని సూచిస్తున్నాయి. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం.



# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం...

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం

ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ద చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠం గుటకాయ స్వాహా

**(మొదటి పేజీ తరువాయి..)**



ప్రజల ఆస్తి 1964 నుంచీ డ్రామ రాసి భూమిగానే నమోదై ఉన్నది. సర్వే నెంబర్: 90లో 18.28 ఎకరాలు, 91 లో135.05, 93లో 5.21 ఎకరాలు 94లో 3.36, మొత్తం 163.10 ఎకరాల భూమి గ్రామ రాసిగా పహణీల్లో నిక్షిప్తమై ఉన్నది. కాలక్రమేణా భూముల అవసరాలు పెరిగిపోవడంతో కొందరు బలవంతులు దీనిపై కన్నేసి ఆక్రమించుకోవడం జరిగింది. 163 ఎకరాలకు గానూ 115 ఎకరాలు అన్యాక్రాంతమై పోయింది. దీనిపై స్థానికులు కన్నెర్ర చేస్తున్నారు. ఇదివరలో పనిచేసిన కొందరు రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఈ దురాగతం జరిగినట్లు తెలుస్తున్నది. ఇందులో 68.19 ఎకరాలకు రెవెన్యూవారు నేరుగా రికార్డు హక్కులు సమకూర్చారు. తత్తిమా దానికి కేవలం ఆక్రమణ మాత్రమే ఉన్నదంటున్నారు. దీనివిలువ గరిష్ఠంగా రూ.30కోట్ల పైమాటే.

**సమగ్ర విచారణ**

స్థానికుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ స్థాయినుంచి విచారణకు ఆదేశాలందడంతో అవినీతి డొంక కదులుతున్నది. అక్రమార్కుల కూసాలు కదులుతున్నాయి. రికార్డుల పరిశీలన మొదలైంది. దీనిపై తహశీల్దార్ మాణిక్యాలరావు మాట్లాడుతూ లోతుగా విచారణ జరుగుతుందని, దురాక్రమణలపై చర్యలు తప్పవని వెల్లడించారు.

## క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి

**తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త**

క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక



డాన్‌బాస్కో పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే క్రీడాకారులో మెళకువలు నేర్చుకోవాలని అన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించి, క్రీడల్లో రాణించాలని కోరారు. సీఎం కప్ వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ఎస్సై వెంకటేష్, సర్పంచ్ మర్సకట్ల ఇందిర, డాన్‌బాస్కో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌రెడ్డి,సత్తెనపల్లి శివకృష్ణ, పలువురు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## తెలగారంలో ఉచిత పశు వైద్య శిబిరం

**తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెలగారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ భుక్యా కాళోజి ప్రారంభించారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందించి, మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని రైతులు తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏడుకొండలు, గోపాలమిత్రలు ఎన్.బాబూరావు, ఆర్. లక్ష్మణ్‌రావు, ఐ. సురేష్, పి. వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, శివకృష్ణ పాల్గొన్నారు.

## తాళ్లగూడెంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం

### గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స

### రైతులకు మందులు పంపిణీ

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గో పాలమిత్ర పశువైద్య శిబిరం విజయవం తం అయింది.కామేపల్లి మండల పశువై ద్యాధికారి డాక్టర్ జి.నాగులు సారథ్యంలో సిబ్బంది ఈ సందర్భంగా చూడు కట్టని, ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స నిర్వహించారు.వాటికి అవసరమైన మందులను రైతులకు పం పిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శిరీష,గోపాల మిత్ర సూపర్వై జర్ వెంకటేష్,గోపాలమిత్రలు ధర్మ, జానీ రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## భద్రాచలం లో 50.4 కేజీ ల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**

బుధవారం ఉదయం తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఆజ్ఞానుసారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్



ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.తిరుపతి ఆధ్వర్యం లో ఎస్ ఐ సిహెచ్.శ్రీ హరి రావు, సిబ్బంది కలిసి భద్రాచలం టూ నెల్లిపాక రోడ్డు లో తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం ఇసుక రీచ్ సమీపం లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక ఫిట్ కారు ను ఆపి తనిఖీ చేయగా దాని లో మొత్తం 50.4 కేజీ ల ఎండు గంజాయి లభ్యమైంది. తదుపరి విచారణ లో ఇట్టి గంజాయి ని తిరువనంతపురం (కేరళ)కి చెందిన అక్షయ్ సురేష్ , కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్ , అనంత కృష్ణన్ లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి తిరువనంతపురం (కేరళ) కు తరలిరిస్తు పట్టుబడ్డారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని , ఫిట్ కార్ ను , ముగ్గురు ముద్దాయిలను , 4 సెల్ ఫోన్లను మరియు రూ. 17 వేల నగదును సీజ్ చేసి ( వీటి మొత్తం విలువ రూ.28 లక్షల 70 వేలు) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు.ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం.ఏ.కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్, హనుమంతరావు, వీరబాబు , ఉపేందర్ లు పాల్గొన్నారు.

## మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్ ముగ్గురిపై కేసు నమోదు

**ముదిగొండ ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్దమండవ గంధసిరి మున్నేరు వాగు నుండి



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను చిరుమర్రి సమీపంలో బుధవారం ఉదయం 10:00 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అక్రమ ఇసుక రవాణాను గుర్తించి సీజ్ చేసి ముదిగొండ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనలో పెదమండవ గ్రామానికి చెందిన షేక్ జానీపాష, తిరుపతిరావు మరియు ముదిగొండకు చెందిన అప్పారావుకు సంబంధించిన మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ముదిగొండ సి ఐ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు అక్రమార్కులను హెచ్చరించారు

## ఊటుకూరులో ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

**కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊటుకూరు నల్ల వారి చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఈసం హను మంతరావు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని ఫీల్డ్ అసిస్టెంట్ చంద్యా,కూలీలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మా ట్లాడుతూ.. కూలీలు ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శ్రమకు తగిన వేతనాన్ని ప్రభుత్వం సక్రమంగా చెల్లిస్తుందని భరోసానిచ్చారు.కూలీలు వేసవి దృష్ట్యా తగిన జాగ్రత్తలు పాటించా లని కోరారు.






## ఆరు ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత

**అశ్వారావుపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త:**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను అటవీ అధికారులు బుధవారం పట్టుకున్నారు. అశ్వారావుపేట మండలంలో సరైన అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్‌లను అటవీ అధికారులు పట్టుకొని వాటిని రేంజ్ కార్యాలయానికి తరలించారు.

## సాగర్ కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**కొణిజర్ల జనవరి 28 ప్రభాత వార్త :**

మండల పరిధిలో తనికెళ్ళ సమీపంలో గల సాగర్ కాలువలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన బుధవారం వెలుగు



చూసింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తనికెళ్ళ సమీపంలో ఉన్న సాగర్ కాలువలో ఓ గుర్తు తెలియని మృతదేహం తేలియాడుతూ ఉండగా అటుగా వెళ్తున్న స్థానికులకు కనిపించడంతో గమనించి వెంటనే స్థానిక పోలీసువారికి సమాచారం అందించగా వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించిగా వారి సహాయంతో మృతదేహాన్ని వెలికితీసి,అనంతరం ప్రభుత్వ వైద్య శాల శవగారంలో భద్ర పరచడం జరిగిందని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతుని వద్ద చరవాని మాత్రమే లభ్యమైనదని, ఎవరికైనా మృతుని ఆచూకీ తెలిస్తే స్థానిక కొణిజర్ల పోలీసువారికి తెలిపి సంప్రదించగలరని స్థానిక ఎస్సై సూరజ్ తెలిపినారు. కాగా ఇట్టి మృతదేహం కుళ్ళ పట్టి దుర్వాసన వస్తున్నా కూడా అన్న ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు బయటకు తీయడంతో పలువురు అయన సేవలు కొనియాడి అభినందనలు తెలిపారు

## ఇంటర్ పరీక్షల జిల్లా కమిటీ మెంబర్గా ప్రిన్సిపాల్

**కారేపల్లి జనవరి 28 ప్రభాతవార్త**

ప్ర భుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి ప్రిన్సిపల్ ఎన్ విజయకుమారి మొట్ట, మొదటి సారిగా ఖమ్మం జిల్లా చరిత్ర లో ప్రథమ మహిళా డిస్ట్రిక్ట్



ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా ఇంటర్ బోర్డునియమించారు. కమిటీ మెంబర్ గా ఎన్నికైన కళాశాల ప్రిన్సిపాల్ కుకళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగాప్రిన్సిపల్ సంఘం నాయకులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు అభినందనలు తెలిపారు.

# బూర్గంపహాడ్ సీహెచ్‌సీలో సురక్షిత ప్రసవం

**- ఇద్దరు చిన్నారులకు జన్మనిచ్చిన మడకం జోగి**

**- తల్లి బిడ్డలు క్షేమం**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గిరిజన మహిళకు విజయవంతంగా ప్రసవం చేశారు. ముల్కలపల్లి మండలం, ఉటాచెరువు గ్రామానికి చెందిన మడకం జోగి (భర్త విజయ్) బుధవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు అధికం కావడంతో 108 అత్యవసరం అంబులెన్స్ కు ఫోన్ చేశారు వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది. హుటా హుటిన అక్కడకు చేరుకున్నారు.సదరు మహిళను వెంటనే.బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితిని గమనించిన డ్యూటీ డాక్టర్ వెంకట్ సాయి, నర్సింగ్ సిబ్బంది వెనువెంటనే స్పందించి ఆమెకు వైద్యం అందించారు. సురక్షి తమైన ప్రసవం అనంతరం ఆమె ఇద్దరు చిన్నారులకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం అందించి, సురక్షి తంగా డెలివరీ చేసిన వైద్య బృందాన్ని వైద్యశాల సూపరిండెంట్ ముక్కంటే శ్వరరావు అభినందించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.




# పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మునిగేలా శివ ప్రశాంత్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 23, 24, 25 తేదీలలో అట్టహాసంగా జరిగి విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మునిగేలా శివ ప్రశాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శివ ప్రశాంత్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తున్నది సవితి తల్లి ప్రేమ మాత్రమేనని, ఆచరణలో మాత్రం విద్యను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి బడ్జెట్‌లో విద్యారంగానికి అతి తక్కువ శాతం నిధులు కేటాయిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేయడం పాలకుల ద్రోహమని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పాలనా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు.విద్యాశాఖకు మంత్రి లేకుండా విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కరించబడతాయని మండిపడ్డారు.పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, పెరుగుతున్న మతోన్మాద-ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి.డి.ఎస్.యూ తో పాటు వామపక్ష విద్యార్థి సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్మించి, విద్యార్థి ఉద్యమాన్ని కొత్త దశకు తీసుకెళ్తామని తెలిపారు.

# బ్రిడ్జి ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టండి

**- పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో సర్పంచ్‌కు వినతి**

**సారపాక, ప్రభాతవార్త:** సారపాక గ్రామ పంచాయతి పరిధిలోని బ్రిడ్జి సమీప ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానిక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ కు పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సమస్యల పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుటకు ప్రతిరోజు కొన్ని వేలమంది భక్తులు వచ్చి పోతూ ఉంటారు ,ఇలాంటి భక్తులకు మొదటగా తారసపడేది సారపాక, ఇక్కడి నుండి భద్రాచలం వెళ్ళు బ్రిడ్జి మార్గంలో చాలా దుర్వాసన, అపరిశుభ్రమైన ప్రదేశము ఇవే మొదట దర్శనం అవుతున్నాయని తెలిపారు.. ఇక్కడ ఈ ఏరియాలో ఉన్న కొంతమంది వ్యాపారులు చికెన్, చేపల వ్యర్థాలను, ఇతర పనికిరాని చెత్తను సైతం తీసుకుపోయి ఆ బ్రిడ్జి దగ్గరలో పారవేస్తున్నారు, దీని వలన చెత్త చెదారం, విపరీతమైన దుర్వాసన వస్తుంది, ఎక్కడెక్కడ నుండో వచ్చే భక్తులకు మొదటగా ఈ దుర్వాసన చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది అని, కొంతమంది భక్తుల దగ్గర నుండి తమకు సమాచారం వచ్చింది అని తెలియజేశారు. అపరిశుభ్రంగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్ల మీద ఆవులు తిరుగుతూ ట్రాఫిక్ కి కూడా అంతరాయం కలుగుతుందని, వాహనాలు తగిలి వాటికి గాయాలు అవ్వడం జరుగుతుందని, సంబంధిత ఆవు యజమానులను ఆవులను రోడ్డుపై ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని సమస్యలపై సర్పంచ్ సానుకూలంగా స్పందించి, ఖచ్చితంగా సమస్య లను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవానీ, గౌరవ సలహాదారు ప్రమీల, మండల సభ్యులు హనుమంతు, ఇందు, లక్ష్మీ, వరలక్ష్మి, నాగదేవి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్య బాధితుడికి రోటరీ క్లబ్ ఆర్థిక సహాయం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో తీవ్రమైన వైద్య సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పి. నరసింహారావు అనే వ్యక్తికి బ్రెయిన్ క్లాట్ మరియు పక్షవాతం సమస్యతో బాధపడుతూ ప్రస్తుతం చికిత్స మరియు ఫిజియోథెరపీ తీసుకుంటున్నారు. ఆర్థికంగా బలహీన స్థితిలో ఉండటంతో వైద్య ఖర్చులు భరించడం వారికి కష్టంగా మారిందని, ఈ పరిస్థితిని గమనించిన రోటరీ క్లబ్ సభ్యులు అందరూ స్పందించి విరాళాలు సమకూర్చగా బుధవారం సమకూరిన రూ.21,000లను వైద్య సహాయంగా పి.నరసింహారావు కుమారునికి అందజేశారు. క్లబ్ సభ్యులు అందించిన ఆర్థిక సహాయాన్ని



ప్రెసిడెంట్ వి.వరలక్ష్మి, సెక్రటరీ సిఏ పి.బాల శ్రీ కృష్ణ మహేంద్ర, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీజ్, అసిస్టెంట్ గవర్నర్ పి.శ్రీమహాలక్ష్మి, పూర్వ అధ్యక్షులు రోటరీన్ ప్రభాకర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ పలివెల రవికుమార్ సమక్షంలో అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీని ఇచ్చినందుకే భట్టిపై ఆరోపణలు

**- డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**



**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై ఇటీవల ఒక ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన మరియు బిఆర్ఎస్ నాయకులైన కేటీఆర్,హరీష్ రావులు చేస్తున్న పలు ఆరోపణలను అవాస్తవాలుగా ప్రజల భావిస్తున్నారని, కావాలని కాంగ్రెస్ పార్టీని కుట్రపూరితంగా విచ్ఛిన్నం చేయడానికి, ఒంటి చేత్తో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని తీసుకువచ్చిన ప్రజా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కొన్ని శక్తులు కంకణం కట్టుకున్నారని అంతర్జాతీయ గాంధీ పదం భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు రాష్ట్రస్థాయి ప్రముఖ రాజకీయ నాయకులు డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి దుయ్యబట్టారు. వీరి అబద్ధపు విషప్రచారాన్ని ప్రజలు నమ్మరని ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళ లోకం సంతోషంగా ఉన్నారని తెల్ల రేషన్ కార్డులు నిరంతరం ఇస్తుండడం వల్ల మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో బడుగు బలహీన వర్గాలు పూర్తిగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అందుకే మొన్నటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో మూడింట రెండు వంతుల గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ పరం అయ్యాయని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా మూడింటి 200కు పైగానే మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ పరం కావడం ఖాయమని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. దుష్ట శక్తులు ఎన్ని విష ప్రచారాలు చేసినా భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కనీసం 25 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తారని శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు.

# ముక్కోటి ఉత్సవాల విజయవంతానికి ఈఓ కృషి అభినందనీయం

**- బూసి రెడ్డి శంకర్ రెడ్డి**



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నూతన కార్యనిర్వాహణ అధికారి గా బాధ్యతలు స్వీకరించినప్పటికీ దామోదర్ రావు ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించారని అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కొనియాడారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించినందుకు దేవస్థానం ఈవో దామోదర్ రావుని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం మరిన్ని వసతి సౌకర్యాలు కల్పించేలా కృషి చేయాలని, రామాయణం విశిష్టతను నేటి సమాజానికి రామాయణం యొక్క ఆవశ్యకతను తెలిపేందుకు రామాయణం పై జాతీయ సెమినార్ నిర్వహిద్దామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి దేవస్థానం ఈవో దామోదర్ రావుకు విజ్ఞప్తి చేశారు. దేవస్థానం ఈవో దామోదర్ రావుని సన్మానించిన వారిలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం పూర్వ అధ్యక్షులు రొ.డా.మడిపెద్ది రమేష్, కోశాధికారి రొ.ధనకొండ రాఘవయ్యలు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ ఎంపిక



**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నూతన కమిటీ ఎంపిక బుధవారం జరిగింది దేవాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బైరెడ్డి సతీష్ అల్లాడి వెంకటేశ్వరరావు లను గ్రామసభ ఎన్నుకుంది స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో నూతన కమిటీ ఎంపిక జరిగింది గతంలో ఉన్న కమిటీని మూడు నెలల క్రితం రద్దుచేసి గత మూడు నెలల నుంచి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దేవాలయ పేరు ప్రతిష్టలు పెంచేందుకు భక్తులు మనోభావాలు దెబ్బ తినకుండా దేవాలయ అభివృద్ధికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు యలమంచి రవికుమార్ కొత్తూరు సీతారామారావు కెల్లా వేణుగోపాల్ ముసలి రాంబాబు దల్లి అప్పలరెడ్డి పలువురు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతల జాతర

- తరలి వచ్చిన భక్తజనం
- వనం నుంచి జనంలోకి సారలమ్మ తల్లి
- నేడు గద్దెకు రానున్న సమ్మక్క తల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28:



మణుగూరు మండలంలోని తొగుడం గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి జాతరకు బుధవారం భక్తజనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసి గిరిజనులు ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తు తరలివచ్చి నిలువెత్తు బంగారం, పసుపు, కుంకుమలు చెల్లించుకున్నారు. వనదేవతల గద్దెల వద్ద వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు పక్కనే ఉన్న రథంగుట్ట అడవిలో వంటలు చేసుకున్నారు. మొదటి రోజు మనం నుంచి శ్రీ సారలమ్మ తల్లిని గద్దెకు తీసుకొచ్చారు. వనదేవత సారలమ్మ తల్లి గద్దె పైకి కొలువుదీరడంతో భక్తులు దర్శించుకుని మొక్కులు



చెల్లించుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతరకు విచ్చేయడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈ జాతరలో ఎమ్మెల్యే పాయం పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈనెల 29న శ్రీ సమ్మక్క తల్లి గద్దెకు రానున్నారు. అడవి తల్లులను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుండటంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను కల్పిస్తున్నారు . తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఎస్సైలు నగేష్, శ్రవణ్ కుమార్‌లు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలే ఏ జెండాగా - తొలిగ్రామసభ

- అభివృద్ధికి ముందంజలో నూతన పాలకవర్గం
- గ్రామ సభలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఆళ్లపల్లి జనవరి 28 ప్రభాతవార్త:

మండల పరిధిలో మర్కోడు గ్రామపంచాయతీ లో తొలి గ్రామ సభ నూతన పాలకవర్గం బుధవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సర్పంచ్ సుతారి రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎంపీపీ పడిగె సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఏర్పడ్డాక మొదటిగా తొలి గ్రామ సభలో ప్రజలు అధికంగా పాల్గొనడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని నూతన పాలకవర్గం ప్రజల సమస్యల కోసం ప్రజలలోనే ఉంటుందని ప్రజలందరూ సహకరించి పనులు చేయించుకోవాలని వారన్నారు. తొలి గ్రామ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో గ్రామాలలో అభివృద్ధి పనులపై కీలక సమస్యలపై నూతన పాలకవర్గం అభివృద్ధి కోసం ముందంజ ఉండాలని గ్రామపంచాయతీలో పనిచేసే వివిధ శాఖల అధికారులపై నూతన పాలకవర్గం దృష్టి పెట్టాలని ప్రజలు సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేయాలని వారు తెలియజేశారు. నూతన సర్పంచ్ సుతారి రమాదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గ్రామాలలో అభివృద్ధిపై ఏజెండాగా గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలపై మిషన్ భగీరథ




తాగునీరు గ్రామాలలో సిసి రోడ్లు గ్రామాలలో ఉన్న బోర్లు సీసీ రోడ్లో లేని మట్టి రోడ్లపై గ్రావెల్ ఏర్పాటు చేయడం కోసం ప్రజలతో చర్చించి ఆమోదం చేయడం జరిగిందని గ్రామపంచాయతీలలో నిధులు లేకున్నా మేడారం జాతరకు వెళ్లాలంటే మర్కోడు నుండి రేగళ్ల మధ్యలో ఉన్న రహదారిపై వాహనాలు పోయే పరిస్థితి లేక అనేక ఇబ్బందులు పడుతుండటంతో నూతన పాలకవర్గం తో చర్చించి గ్రావెల్స్ పోయడం జరిగిందని నిరుపేదలకు ఇంద్ర మీ ఇల్లు తప్పనిసరిగా వస్తాయని ఎవరు అధైర్యపడవద్దని ప్రజలందరూ నూతన పాలకవర్గానికి సహకరిస్తే అభివృద్ధికి మేము ముందంజగా ఉంటామని గ్రామాలలో ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిశీలిస్తామని ఈ గ్రామసభలో అంగనవాడి పాఠశాలల ఉపాధ్యాయులు అనేక సమస్యలపై తెలియజేశారని మీరు ఇచ్చిన సమస్యలపై పరిశీలిస్తామని మా పరిధిలో కానటువంటిది పై అధికారులకు దృష్టికి తీసుకువెళ్తామని సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్యోగులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డివైడర్ ప్రమాదాల నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు.

ఆర్ అండ్ బి శాఖ డివైడర్ దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

డివైడర్ పై ఉన్న రాళ్లను తొలగిస్తున్న జేసీబీ.

ఏన్కూరు, జనవరి 28, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్ ను వా హనదారులు ఢీకొట్టడంతో నిత్యం ప్రమాదాలు జరగడంతో.. ప్రమాదాల నివా రణ చర్యలకు గ్రామపంచాయతీ కార్యదర్శి ధారావతు కృష్ణ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వాహనాలు నడిపే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా డివైడర్ పై ఉన్న రాళ్ళను జేసీబీ సహాయంతో తొలగించే కార్యక్రమానికి గ్రామపంచా యతీ కార్యదర్శి ధారావతు కృష్ణ శ్రీకారం చుట్టారు. నిత్యం ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో కొంత వరకైనా ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో.. వాహనదారులు హర్షం వ్యక్తం



చేస్తున్నారు. ఇదే రహదారిపై నిరంతరం వాహ నాలు రాక పోకలు సాగిస్తు ంటాయి. ట్రాఫిక్ రద్దీ కావడం.. భారీ వాహనాలు ప్ర యాణిస్తుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద ట్యాంకర్లు వాహనాలు సైతం ఈ డివైడర్ ను ఢీ కొట్టి బోల్తా పడటంతో.. వాహన దారుల కు ట్రాఫిక్ అంతరాయం జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయినా గాని ఆర్ అం డ్ బి శాఖ అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని.. ఆ ర్ అండ్ బి శాఖ అధికారులు చేయవలసిన పనులను సైతం గ్రామ పంచా యతీ కార్య దర్శి కృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయించడంతో కొంత వరకు అయిన ప్రమాదాలు నివారించవచ్చుని గ్రామస్తులు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి వెంటనే డివైడర్ దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే కొంత మేరకు ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకున్నట్లు అవుతుందని ఆదిశగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు డివైడర్ దగ్గర ప్రమాదాల నివారణ కోసం.. ప్రమాద హెచ్చరి క బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. డివైడర్ దగ్గర బో ర్డులు ఏర్పాటు చేయకపోవడం వలన అధికారుల నిరక్ష్యాన్లికి వాహనదారు లు బలి కావాల్సిందేనా అని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే.. ప్రమాదాలను అరికట్టే విధంగా ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరు తున్నారు.

## అక్రెడిటేషన్ కార్డులు పెంచాలిమంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు.

-ఏన్కూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్

ఏన్కూరు, జనవరి 28, ప్రభాత వార్త:

అక్రెడిటేషన్ కార్డులు పెంచాలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్. సందీప్ నాయక్ కోరారు. మీడియా కార్డుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ వర్కింగ్ జర్నలిస్టు లందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రభుత్వం సవరణ జీవో 103ను జారీ చేయడంపై రాష్ట్ర సమాచార.. పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏన్కూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధీరావత్. సందీప్ నాయక్ కృత జ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ధీరావ త్ సందీప్ నాయక్ మాట్లాడుతూ. . జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఆయా ఎడిషన్ సెంటర్లలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని.. జిల్లా అక్రెడిటే షన్ కమిటీల్లోనూ జర్నలిస్టులకు స్థానం కల్పించాలని ఆయన కోరారు. జర్న లిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బాలా బత్తుల శివకుమార్, ప్రధాన కా ర్యదర్శి బీ. గోపికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఇ. అశోక్ రెడ్డి, బీ. రమేష్, జాయిం ట్ సెక్రెటరీలు యం. ఠాగూర్, డి. రాము, ట్రెజరర్. నరసింహా, నెంబర్ కే. చంద్రశేఖ ర్, తదితరులు పాల్గొన్నారు.



## 8వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థినిగా కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్

- పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల అధికారికి పత్రాల అందజేత
- అభివృద్ధి నినాదంతో ప్రజాక్షేత్రంలోకి.. బిఆర్ఎస్ ధీమా
- గెలుపే లక్ష్యంగా కదులుతున్నాం: జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్

పాల్వంచ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం తొలిరోజే 8వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం తన భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్, పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.



### - అభివృద్ధికి బాటలు వేస్తాం

ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ.. పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్లలో పార్టీ గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. 8వ డివిజన్ బాధ్యతను తాను పర్యవేక్షి స్తున్నానని, ఇక్కడ ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు. అభ్యర్థిని సంధ్యా పటేల్ గెలుపు ద్వారా డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే అజెండా.. అలాగే అభ్యర్థిని కాంపెల్లి సంధ్య పటేల్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని ప్రతి గడపకూ చేరుకుని ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నామని, ఎన్నికల తర్వాత మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంధ్యకు మద్దతు తెలిపారు.

### - కాంగ్రెస్ వైఫల్యాలపై పోరు:

గత వారం రోజులుగా డివిజన్ వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామని సంధ్యా పటేల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని, ఆ అబద్ధపు హామీలను ప్రజల్లో ఎండగడుతున్నామని ఆమె పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఎంపీలు, ఎమ్మెల్సీల నిధులతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చూడాలి...

**- సర్పంచ్‌లు, కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం**

లక్ష్మీ ౖదేవిపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:

లక్ష్మీ ౖదేవిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుస్మిత అధ్యక్షతన నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శిలకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మంచినీటి సమస్య, పారిశుద్ధం, వీధి దీపాలు, ఇతరత్రా సమస్యల గురించి చర్చించడం జరిగింది. రానున్న వేసవికాలంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఫిబ్రవరి 1వ తారీకు నుంచి 20వ తారీకు వరకు ప్రతి గ్రామంలో మంచినీటి సమస్యలపై సర్వే చేయడం జరుగుతుందని మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ వారు తెలియజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఎంపీఓ , మిషన్ భగీరథ డిఈ, గ్రేడ్ డిఈ, మిషన్ భగీరథ ఏఈ, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిపిఐలోకి వలసల జోరు...

**- కూనంనేని సమక్షంలో 50 కుటుంబాల చేరిక**

**- ఎర్రజెండా నీడకు 34వ డివిజన్ కరకవాగు వాసులు**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 28 ప్రభాతవార్త:

కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు 34వ డివిజన్‌కు చెందిన సుమారు 50 కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కూనంనేని ఎర్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ నాయకులు జక్కా వెంకటేశ్వర్లు, బోడ భీమా నాయక్ సమన్వయంతో ఈ భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 34వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న భట్టు విజయను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండానే మనందరికీ అండగా ఉంటుందని నూతనంగా పార్టీలో చేరిన వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరిన వారిలో భట్టు విజయ, భట్టు హరి, అజమీర భీమా, సీతారాం, వీరన్న, మధు, కృష్ణ, ఫజిల్, సక్రి, నీల తదితరులు ఉన్నారు.



## పాల్వంచ మండల ఎంపీడీవోగా బొగ్గ నారాయణ బాధ్యతల స్వీకరణ

పాల్వంచ టౌన్,జనవరి 28,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఎంపీడీవో (ఎఫ్ఎసి)గా విధులు నిర్వహిస్తున్న విజయభాస్కర రెడ్డి,భద్రాచలం మండలంలో ఎంపీడీవో (ఎఫ్ఎసి)గా పనిచేస్తున్న బొగ్గ నారాయణ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఇదే సమయంలో ఇప్పటివరకు పాల్వంచ మండల ఎంపీడీవోగా పనిచేసిన విజయభాస్కర రెడ్డి డిఆర్డిఏ కార్యాలయంలో ఏపీడి (అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్)గా డిప్యూటేషన్‌పై వెళ్లారు.ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది బొగ్గ నారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.



## కార్మికవాడలో జాతర ప్రారంభం..

**- గద్దెలపైకి చేరిన సారక్క...**

రుద్రంపూర్, జనవరి 28 ప్రభాతవార్త:



గౌతమ్ పూర్ పంచాయతీలోని ఎర్రగడ్డ వద్ద గల సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద బుధవారం నుండి జాతర వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతర నాలుగు రోజులు పాటు జరగనుంది. సమ్మక్క గద్దల వద్దకు సమ్మక్క సారక్క



జాతరలో భాగంగా తొలిరోజు సారలమ్మ గద్దెల పైకి చేరుకున్నారు వనం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు సార్లమ్మను వాయిద్యాలతో భక్తుల పూనకాలతో గద్దెల వరకు వరకు చేరుకున్నారు ఈ జాతర నాలుగు రోజులపాటు నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. సర్పంచ్ కళ్యాణి, కమిటీ సభ్యులు బిక్షపతి, రవీందర్, కాసర్ల సమ్మయ్య, గోపి కుమారస్వామి, బడే రమేష్, బాలాజీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు - నామినేషన్‌ల దాఖలు వివరాలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, జనవరి 28 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అశ్వారావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ ఉండగా, వాటిలో 106 వార్డులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్‌లు దాఖలయ్యాయని తెలిపారు. వీటిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) - 2, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) - 1 నామినేషన్‌లు ఉన్నట్లు వెల్లడించారు.ఇల్లందు మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను ఇప్పటివరకు 1 నామినేషన్ దాఖలైందని, ఈ నామినేషన్ బీజేపీ తరఫున నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లోని 60 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్‌లు దాఖలయ్యాయని, వీటిలో బీఆర్ఎస్ - 2, స్వతంత్ర అభ్యర్థి - 1 నామినేషన్ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.మొత్తంగా జిల్లాలో ఇప్పటివరకు 7 నామినేషన్‌లు దాఖలయ్యాయని, వీటిలో బీజేపీ - 3, బీఆర్ఎస్ - 3, స్వతంత్ర అభ్యర్థులు - 1 కాగా, ఇతర రాజకీయ పార్టీల నుంచి ఇప్పటివరకు ఎటువంటి నామినేషన్‌లు దాఖలుకాలేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ జనవరి 30, 2026 సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువు లోపు అవసరమైన పత్రాలతో నామినేషన్‌లు దాఖలు చేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.




## తొలి రోజు ఒకేఒక నామినేషన్... 8వ డివిజన్ నుంచి కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్ దాఖలు...

**- పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల అధికారికి పత్రాల అందజేత**

పాల్వంచ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. తొలిరోజు కేవలం ఒకేఒక నామినేషన్ దాఖలు చేశారు. 8వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం తన భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ,పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ.. పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్లలో పార్టీ గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. 8వ డివిజన్ బాధ్యతను తాను పర్యవేక్షిస్తున్నానని, ఇక్కడ ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు. అభ్యర్థిని సంధ్యా పటేల్ గెలుపు ద్వారా డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్

రుద్రంపూర్, జనవరి 28 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం కొత్తగూడెం ఏరియాలో ప ర్య టి ం చా ర ు. నూతనంగా జరుతున్న రైల్వే సైడింగ్ పనులను సమీక్షి ంచారు. అనంతరం వికేఓసి సి.హెచ్.పి కొరకు స్థల పరిశీలన, పనులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుతో కలిసి సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా డైరెక్టర్ రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ మాట్లాడుతూ... నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థం పెంచేలా చూడాలని జిఎం గారితో పాటు సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు, జిఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడా మైదానం లేకుండా నిర్మాణాలపై విద్యార్థులు యువత నిరసన

**- సిరిపురం గ్రామంలో ఉద్రిక్తత**

**మధిర జనవరి 28 ప్రభాతవార్త:**

సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ కళాశాల అడ్వాన్సుడ్ టెక్నికల్ ఇన్ సెంటర్ భవన నిర్మాణాల విషయంలో యువకులు విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు కొద్దిరోజులుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ఉన్న జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాల ల మధ్యలో ఉన్న క్రీడ మైదానంలో ఇప్పటివరకు విద్యార్థులతోపాటు గ్రామానికి చెందిన యువకులు క్రీడ మైదానంగా ఉపయోగించుకోవడం కొనసాగుతూ వస్తుంది. కాగా ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇక్కడ నూతన జూనియర్ కళాశాల భవనానికి అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ భవనాల నిర్మాణాలకు కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ మేరకు నిర్మాణాలను చేపడుతున్న కాంట్రాక్టర్ల ను స్థానిక విద్యార్థులు యువత పనులు చేయకుండా నిలుపుదల చేసే ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కూడా మైదానంలో పనులు చేపడుతున్న యంత్రాలను సిబ్బందిని అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాము చదువుకోవడంతోపాటు క్రీడా లలో తమ ప్రతిభను చాటుకునేందుకు మైదానాన్ని కొనసాగించాలని, మిగిలిన ప్రాంతంలోనే కళాశాల ఏటీసీ భవనాల నిర్మాణాలను చేపట్టాలని వారు ప్రధాన డిమాండ్ గా నిరసన



వ్యక్తం చేయడం కనిపించింది. పనులను నిలుపుదల చేయడంతో విషయాన్ని తెలుసుకున్న అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ ్రీ భార్గవి సిబ్బందితో కలిసి ప్రాంగణానికి చేరుకున్నారు. యువకులు విద్యార్థులు న్యాయపరంగా తమ సమస్యను అధికారులకు వివరించుకొని పరిష్కరించుకునే దిశగా పనిచేయాలి తప్ప చట్ట వ్యతిరేకంగా వ్యవహరించరాదని సూచించారు. దీంతో తాత్కాలికంగా సమస్య సద్దుమణిగింది. గ్రామానికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు పెద్దలు ఈ విషయమై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి విన్నవించాలని నిర్ణయించుకోవడంతో నిరసన తాత్కాలికంగా వాయిదా పడింది.

# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ విద్యాచందన**

**కొత్తగూడెం, జనవరి 28 ప్రభాతవార్త:**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్టీ), జోనల్ అధికారులు మరియు అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, ఎన్నికల సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు. స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.



ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ... మద్యం స్వాధీనం (లిక్కర్ సీజ్యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి, మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఇఫ్ఎస్టీ బృందాలు ఎస్ఎస్టీ బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్‌ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్‌బ్యాగ్‌ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు మరియు అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు మరియు అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, రాజశేఖర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాపకొల్లు రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా జరపాలి

**- సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 28:**

మండల కేంద్రం నుంచి పాపకొల్లు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా జరపాలని, ఇష్టారాజ్యాంగా నిర్మాణం జరిపితే సహించేది లేదని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. పాపకొల్లు రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం మూడు అడుగులు మాత్రమే పెంచుతున్నారని, దీనివలన ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించదని ఆయన అన్నారు. పాపకొల్లు రోడ్డులో వాహనాల రద్దీ దృష్ట్యా భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బుధవారం భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో పాపకొల్లు రోడ్డు రద్దీగా ఉంటుందని, మూడు అడుగులు మాత్రమే విస్తరించి పనులు జరిగితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం జరగదని అన్నారు. పాపకొల్లు పరిసర ప్రాంత గ్రామాల నుంచి తమ అవసరాల కోసం మండల కేంద్రానికి ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. మండల కేంద్రంలోని పాపకొల్లు క్రాస్ రోడ్ కూడలిలో ప్రధానంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీవీబీ బ్యాంకులు, సొసైటీ కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఉండటతోపాటు ఈ మార్గం నుంచే జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పక్కనే



ఉన్న బ్యాంకుల వద్దకు వచ్చిన ప్రజలు పార్కింగ్ లేకపోవడంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాపకొల్లు క్రాస్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆటో కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు వెడల్పు పెంచి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, మధు, యాస రోశయ్య, చాంద్ పాషా, కొండా వీరయ్య, గార్లపాటి వీరభద్రం, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ, మోదుగు దానేలు, గార్లపాటి కిరణ్, కృష్ణ, ఇల్లంగి సుందర్రావు, కోటి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపుతాం

**- రైల్వే అండర్ పాస్‌పై డిపిఆర్ ఇస్తే తక్షణమే అనుమతులు**

**- రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి**

**మధిర జనవరి 28 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని చేపట్టనున్నదని ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మధిరలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 20 ఏళ్లుగా మధిర నియోజకవర్గం లో శాసనసభ్యులుగా ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలన్నారు. భట్టి విక్రమార్క మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. పట్టణాన్ని రెండుగా చీల్చుతున్న రైల్వే లైన్ వద్ద ఏర్పాటుచేయతలు పెట్టిన అండర్పాస్ కు సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి డి పి ఆర్ సమర్పించలేదని ఇది ఇప్పటికైనా ఇస్తే 48 గంటల్లో అనుమతులు మంజూరు చేయిస్తామని శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో పనిచేసే అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేసేందుకు సిద్ధమైందని తమ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీ లో జరిగిన అవినీతిపై విచారణ నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ జిల్లా బాధ్యులు రాంశెట్టి నాగేశ్వరరావు చిలువేరు సాంబశివరావు కుంచెం కృష్ణారావు పాపట్ల రమేష్ శివరాజ్ సుమంత్ గడ్డం శ్రీహరి తదితరులు ఉన్నారు.

# నేత్రదానం శ్రేష్ఠమైన దానం

**- ఖమ్మం నేత్రనిధి టెక్నిషియన్ మందా నాగేశ్వరరావు**

**బోనకల్, ప్రభాతవార్త :** నేత్రదానం శ్రేష్ఠమైన దానం అని ఖమ్మం నేత్రనిధి టెక్నిషియన్ మందా నాగేశ్వరరావు తెలిపారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన పల్లా రామకోటయ్య (93) మంగళవారం రాత్రి మరణించారు. కుటుంబ సభ్యులు ఆయన కళ్ళను ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. బుధవారం ఉదయం నేత్రదానం అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ నేత్రదానం వల్ల కార్నియా సమస్య ఉన్న 15 20 సంవత్సరాల వయసున్న ఇద్దరికి చూపు తెప్పించడానికి ఉపయోగపడుతుందన్నారు. చొప్పకట్లపాలెంలో ఇప్పటికి 20కి పైగా నేత్రదానం చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా రామకోటయ్య కుమారుడు పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, కుటుంబ సభ్యులు పల్లా స్వరాజ్యలక్ష్మి, కృష్ణకుమారి, మండెపుడి విజయలక్ష్మి, దండముడి శేషుకుమారి, యడ్లపల్లి లీల, మండెపుడి శ్రీలక్ష్మి, చలమల అజెయ్ కుమార్, కొండేటి అప్పారావు, మార్కపూడి రజిని, బోయినపల్లి లక్ష్మి, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె...

**- జాతీయ కార్మిక సంఘాలన్నీ విజయవంతం చేద్దాం...**

**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్**



**కొత్తగూడెం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త:**

కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మోడీ దేశంలో కార్మికులు బ్రిటిష్ పాలకులు పై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు మొత్తం బడా పారిశ్రామిక వర్గాలు కు లాభం చేకూర్చాలని 50 కోట్ల కార్మికుల హక్కులను మోడీ కాలరాస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ ఆరోపించారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాలు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి సిఐటియు, ఇఫ్టు, టీయుసిఐ, బిఆర్టీయూ, సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో యూసుఫ్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి అమరత్వం పొంది సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారీ వర్గాలకు ప్రస్తుతం లేబర్ చట్టాలు అడ్డంగా ఉన్నందున వాటిని మార్చాలని అదాని,అంబానీ లాంటి పెట్టుబడుదల వర్గాల విజ్ఞప్తిని అనుకూలంగా దేశంలో 50 కోట్ల మంది కార్మికుల కు ఉపయోగం గా ఉన్న 29 లేబర్ చట్టాల వలన గత 77 ఏళ్ల నుంచి సుఖసంతోషాలతో ఉంటా ఉంటే వాళ్ల కుటుంబాలను వీధిపాలు చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం బరితెగించి నూతనంగా నాలుగు లేబర్ కోల్డ్ తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సదస్సులోఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటీ ప్రసాద్,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జలీల్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య, జిల్లా ప్రధాన సురేందర్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో కార్మికుల చట్టాల నిర్మూలన చేసి కార్మికులను నిరాయుధం లని చేసి వాళ్ళ శ్రమను పెట్టుబడి దారులకు దోచి పెట్టేందుకు మోడీ ప్రభుత్వం శాసనం చేస్తుందని ఈ దేశంలో కార్మికులు భారతీయులు కాదా? వాళ్ళకి కుటుంబాలు లేవా?భారతదేశం లో పుట్టి పెరిగినటువంటి కార్మికుల శ్రమను విదేశీ పెట్టుబడిదారులకు దోచిపెట్టడం అంటే మరోసారి బ్రిటిష్ పరిపాలకులను ఆహ్వానించడం కాదా అని అన్నారు. రాజ్యాంగంను రద్దు చేసే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుందని ఇప్పటికి మోడీ ప్రభుత్వం ఒకవైపు కార్మి చట్టాల మార్పు,ఉపాధి హామీ చట్టం మార్పు చేస్తూ రద్దు చేస్తూ, విద్యుత్ సవరణ బిల్లు,విత్తనసవరణ చట్టం,ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడి ఆహ్వానం,స్వదేశీ బ్యాంకులపై విదేశీ బ్యాంకులతో పెట్టుబడు లకు ఆహ్వానం, రక్షణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు,ఇలా చెప్పుకుంటూ పోతే భారత దేశంలో ప్రకృతి వనరులు మొత్తాన్ని కూడా సర్వనాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం దారులు తెరుస్తూ దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని వారు ఆరోపించారు. ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు నాగభూషణం,జి నగేష్ గోనె మని,వంగ వెంకట్, భాస్కర్, ఎండూరి ప్రభావతి, కే బ్రహ్మాచారి, భూక్యా రమేష్,జి పద్మ, నూపా భాస్కర్, సంజీవ్, డీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా జిఎంకు ఘనా సన్మానం...



**రుద్రంపూర్, జనవరి 28 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా లో జిఎం గా విధులు నిర్వహిస్తున్న ఎం.షాలేం రాజు గణతంత్ర దినోత్సవం నాడు కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సింగరేణి సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఉదయం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జిఎం చాంబర్ లో జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజును శాలువ కప్పి ఘనంగా సన్మానించిన కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియా ఎఐటియుసి నాయకులు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు, నాణ్యమైన బొగ్గు రవాణా, కార్మికుల భద్రతా చర్యల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఈ గుర్తింపు లభించినట్లు ఎఐటియుసి నాయకులు అన్నారు. కార్మిక కాలనీల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో, ఆవిధంగా ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లోనూ పలు సంక్షేమ కార్యక్రమాలు అందించారని, జీఎం షాలేం రాజును కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని ఎఐటియుసి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య,వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హుమాయూన్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, భుక్య రమేష్, నాయకులు మండల రాజేశ్వరరావు, మల్లికార్జున్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆదరాబాదరాగా మున్సి "పోల్స్"...

**- అభ్యర్థులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న ఎన్నికల కమీషన్**

**- జెబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం నిర్వహించిన తీరు సరైనదిగా లేదని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ కుంభమేళాగా చెప్పుకునే సమ్మక్క సారలమ్మ జాతరలో తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటుండగా కార్పొరేషన్,మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి కనీసం సమయం ఇవ్వకుండానే ఉరుకులు పరుగులు పెట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ దుందుడుకు స్వభావంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఒక వైపు పండగ ఉత్సవాలు,మరోవైపు ఎన్నికలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని, ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్గా మార్చే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, డివిజన్ల విభజనపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల పోటీ చేసే అభ్యర్థులలో, ఓటర్లలో గందరగోళం నెలకొందని అన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా కార్పొరేషన్ అవుతుందా? లేక మున్సిపాలిటీగానే కొనసాగుతుందా? అనే సందిగ్ధంలో ఉండగానే నోటిఫికేషన్ రావడం విమర్శలకు తావిస్తోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలనుకున్నప్పుడు ప్రజలు ఆలోచించుకునే విధంగా అభ్యర్థులు పోటీ చేసే విధంగా కొంత సమయం ఇవ్వాలని అన్నారు.ఈ విషయంలో ఎన్నికల కమీషన్ ఒక్కసారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతతో పాటు, స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సమయోచిత నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల కమీషనర్ను కోరారు.

# ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పాల్గొంటుంది

**- జిల్లా అధ్యక్షుడు మల్లెల వీరనారాయణ**



**పాల్వంచ టౌన్,జనవరి 28,ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రెస్ క్లబ్లో బుధవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సమావేశంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జరగనున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సక్రియంగా పాల్గొంటుందని ఆయన వెల్లడించారు.పార్టీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు అధికారం అందించడమేనని,వారి హక్కుల సాధన కోసమే ఈ పార్టీ ఆవిర్భవించిందని ఆయన స్పష్టం చేశారు."అధికారం – ఆత్మగౌరవం – మా వాటా ఎవరికెంతో వారికి అంత" అనేదే తమ పార్టీ నినాదమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల అధ్యక్షులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బార్ కౌన్సిల్ ఎన్నికలకు సర్వం సిద్ధం...

**- కొత్తగూడెం చేరుకున్న ఎన్నికల సామాగ్రి**

**- బార్ కౌన్సిల్ ఓటర్లకు సూచనలు చేసిన లక్కినేని**

**కొత్తగూడెం లీగల్, జనవరి 28 ప్రభాతవార్త:**



ఈనెల 30న జరిగే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి లక్కినేని సత్యనారాయణ పర్యవేక్షణలో ఎన్నికలకు సంబంధించిన సామగ్రి అందుకున్నారు. ఈ ఎన్నికల సామగ్రిలో బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు, ఓటర్ల జాబితా, ఎన్నికల కిట్, సీల్ కవర్లు తదితర అవసరమైన సామాగ్రి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు.

**- బార్ కౌన్సిల్ ఓటర్లకు సూచనలు**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు 30 వ తేదీ కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరి హాల్లో శుక్రవారం ఉదయం 10:30ని నుండి సాయంత్రం 5 గంటల వరకు వరకు నిర్వహించబడుతాయి. ఈ ఎన్నికల్లో కొత్తగూడెం జిల్లా బార్ నుండి 326 మంది న్యాయవాదులు వారి ఓటు హక్కు ని వినయోగించుకొనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 23 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నిక చేయబడతారు. ఓటరు బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు చూపించి బ్యాలట్ పేపర్ పొందాలి. ఓటరు ఓటర్ల జాబితాలో సంతకం చేసి గోప్యంగా ఓటు నమోదు చేయాలి.బ్యాలట్ పేపర్పై అభ్యర్థుల పేర్ల ఎదుట వన్, టూ, త్రీ, ఫోర్, ఫైవ్ అనే పదాలను రాయాలి. కనీసం 5 ప్రాధాన్యతలు తప్పనిసరి; తక్కువైతే ఓటు చెల్లదు. సంఖ్యల రూపంలో (1,2,3..) రాయరాదు; అలా రాస్తే బ్యాలట్ పేపర్ చెల్లదు. పోలింగ్ బూత్లోకి సెల్ ఫోన్లు, కెమెరాలు తీసుకెళ్లరాదు. ఓటింగ్ అనంతరం బ్యాలట్ పేపర్ను నిర్ణయించిన విధంగా మడిచి బ్యాలట్ బాక్స్లో వేయాలి.

# గ్రామ పంచాయతీలో సమస్యలపై పాలకవర్గం నిరక్ష్యం

**పాల్వంచ టౌన్,జనవరి 28,ప్రభాతవార్త:**



కేశవపురం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడి చాలా కాలం గడిచినప్పటికీ గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలపై తగిన శ్రద్ధ చూపడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు,వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాకుండా యథాతథంగా కొనసాగుతున్నాయని వారు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పలు మార్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు,అలాగే పంచాయతీ సెక్రటరీ మేడం వివరంగా తెలియజేసినప్పటికీ,ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సమస్యలను పట్టించుకోకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.తక్షణమే పాలకవర్గం స్పందించి గ్రామ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని,లేనిపక్షంలో ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.




## వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సారంగపాణి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



వైరా ఏసీపీగా సాదుల సారంగపాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం రిపోర్ట్ చేశారు.

## మారాథోన్ రన్నర్ పిల్లిరాజును అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



ఇటీవల ముంబై, కోల్‌కతా, ఢిల్లీ నగరాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి మారాథోన్‌లలో పాల్గొనితన ప్రతిభతో మెడల్స్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఇటీవల నిర్వహించిన ముంబై మారాథోన్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పాల్గొన్నారని, ఇది ఆసియాలోనే అతిపెద్ద మారాథోన్‌గా గుర్తింపు పొందిందని పిల్లి రాజు తెలిపారు. పోలీస్ అధికారుల ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక మారాథోన్‌లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు.

## రాజగోపురం నిర్మాణం కోసం భిక్షాటన

### - సైకిల్‌పై బిక్షాటన చేస్తున్న శివనాగస్వామి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం లో రాతి రాజ గోపురం నిర్మాణం కోసం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి సైకిల్ యాత్ర చేస్తూ భిక్షాటన చేపట్టారు బుధవారం కరీంనగర్ నుండి వరంగల్ పట్టణం వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తూ రాజగోపురం నిర్మాణం కోసం భిక్షాటన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాతి రాజగోపురం నిర్మాణం కోసం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆశీస్సులతో సైకిల్ యాత్రను ప్రారంభించామని సుమారు 3200 కిలోమీటర్ల మేరకు సైకిల్ యాత్ర చేస్తూ భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందుకు దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు మేడారం జాతర అనంతరం వరంగల్ నుండి సైకిల్ యాత్ర తిరిగి ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు.

## ధూప దీప నైవేద్యం అందని దేవాలయాలకు చేయూత

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రభుధ్వూప దీప నైవేద్యం అందక ఉన్న దేవాలయాలకు ప్రతినెల ధూప దీప నైవేద్యం ఖర్చులు ఉచితంగా అందివ్వనున్నట్లు చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శివ నాగ స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం దేవాలయాలకు అందించే ధూప దీప నైవేద్యం పథకం అందని దేవాలయాలను గుర్తించి ప్రతి నెల ధూప దీప నైవేద్యానికి అయ్యే ఖర్చులు నరసాపురం లో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రం నుండి అందించనున్నట్లు ఆయన తెలిపారు అలాగే ఉత్సాహకులు దేవాలయాల్లో పూజలు నిర్వహించేందుకు ముందుకు వస్తే వారికి లఘు పూజ విధానాన్ని కూడా నేర్పించనున్నట్లు ఆయన తెలిపారు వివరాలకు చిన్న అరుణాచల క్షేత్రాన్ని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అనాధ శవాలకు అన్నం అంత్యక్రియలు

ఖమ్మం అర్బన్, జనవరి 28(ప్రభాతవార్త):



ఖమ్మం నగరం లోని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు గురువారం రెండు గుర్తుతెలియని అనాధ శవాలకు అంత్య క్రియలు నిర్వహించారు. ఇటీవల ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలోని గుర్తుతెలియని ఇద్దరు మగ రైలు ప్రమాదంలో మృతి చెందగా మృత దేహాలను ప్రభుత్వ వైద్యశాలలో మార్చరిలో భద్రపరిచారు. మృతదేహాల కొరకు ఎవరూ రానందున పోలీసులు అనాధ మృతదేహాలుగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాలను అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా అందించారు. ప్రభుత్వ వైద్యశాల మార్చురీ నుండి రైల్వే పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాలను స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం బుధవారం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి





రామ స్వరూప్ ఆచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగ ళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.

## నాట్య కళా మహోత్సవంలో "సర్వజ్ఞ" విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం జనవరి 28 ప్రభాతవార్త:




వీడిఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. బ్రింద అరుదైన ఘనత సాధించింది. ఈ నెల 24న హైదరాబాద్ లోని ప్రసిద్ధ భాస్కర బిర్లా ఆడిటోరియంలో, "కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "నాట్య కళా మహోత్సవం"లో బ్రింద తన అద్భుత నాట్య ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో తన సృజనాత్మకతను చాటుతూ, భరతనాట్య విభాగంలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు ప్రతిష్టాత్మక "నాట్య ప్రతిభ అవార్డు"ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డైరెక్టర్ కె. నీలిమ బ్రిందను అభినందించారు.

## దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

### - భద్రాచలం సిఐ నాగరాజు

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు. ఇటీవల కాలంలో అధికంగా ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. చోరీలకు గురి అయిన ద్విచక్ర వాహనాల కొరకు అన్వేషిస్తున్నామని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ సమయాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, నిర్విరామంగా బ్లూ కోర్టు పోలీసులను పట్టణం మొత్తం విస్తృతంగా పర్యటింపజేస్తున్నామని పేర్కొన్నారు. వాహన యజమానులు తమ ద్విచక్ర వాహనాలను రాత్రి సమయాల్లో ఇంటి బయట ఉంచుతున్నారని, వాహన యజమానులు కూడా స్వీయ భద్రత పాటించాలని సూచించారు. ముఖ్యంగా మెకానిక్ బైక్ షాపుల వద్దకు పొంతనలేని ఆధారాలతో, సమాధానంతో ఎవరైనా ద్విచక్ర వాహనాల రిపేర్లకు వస్తే వెంటనే డయల్ 100 కు లేదా 87126 82105 నెంబర్లను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

# అద్భుతంగా బొమ్మల కొలువు

- అందమైన రంగవల్లులు
- ఎంతో విశిష్టమైనవి మన సంస్కృతి సాంప్రదాయాలు
- మణుగూరు ఏరియా బొమ్మల కొలువు

**కార్యక్రమంలో గౌరవ అతిథులు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :





సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లోని బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ నందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బొమ్మల కొలువు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు క్లబ్ ఆవరణంను పచ్చని తోరణాలతో, ఆకర్షణీయమైన రంగవల్లులతో, విద్యుత్ దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా తీర్చిదిద్దారు. మణుగూరు ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమనికి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సతీమణి మాలతి, డైరెక్టర్( ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు సతీమణి పద్మ, కొత్తగూడెం సేవ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు మధురవాణి , సత్తుపల్లి సేవ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మి, ఇల్లందు సేవ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు వి. రమ ముందుగా దేవతా ప్రతిమలకు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ వేడుకకు విచ్చేసిన మహిళలను ఉద్దేశించి దుర్గం సుమతి మాట్లాడుతూ మన దేశ సాంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి అని అన్నారు. మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా బొమ్మల కొలువును ఎంతో చక్కగా తీర్చిదిద్దడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం గౌరవ అతిథులు పాల్గొన్న డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సతీమణి మాలతి, డైరెక్టర్( ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి, డైరెక్టర్ (ఈ ఎం) తిరుమల రావు సతీమణి పద్మలు మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధతో ఎంతో శ్రమతో కనుల పండుగగా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు అలాగే చక్కటి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన మహిళలకు, యువతులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీదేవి, లేడీస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ హారతి ఇల్లందు లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు లక్ష్మి, సరిత, స్వాతి, లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు హద్దులు ఏర్పాటు

అశ్వాపురం,ప్రభాతవార్త, జనవరి 28:



మొండికుంట మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులు కూరగాయల షాపులు చికెన్ షాపులు తదితర వ్యాపారుల వ్యాపార సముదాయాల వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది వ్యాపార సముదాయాలు ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా విస్తరించకుండా హద్దులు నిర్ణయించారు. గతంలోనే గ్రామపంచాయతీ నోటీసు ద్వారా డ్రైనేజీకి బయట ఉన్న షాపులు మరియు షాప్ నేమ్ బోర్డుల గురించి తెలియచేసి, అలాగే గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పాలకవర్గం సమక్షంలో షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో మెయిన్ రోడ్డు మధ్య (సెంటర్ )నుండి 40 అడుగులు విడిచిపెట్టి షాపులను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అదే క్రమంలో ఈరోజు మెయిన్ రోడ్డు మధ్య నుండి 40అడుగుల దూరంలో సున్నం లైన్ తో మార్కింగ్ చేశారు. ఈ నిబంధనలను దాటి బయటకు వచ్చిన షాపుల యజమానులు ఫిబ్రవరి ఒకటవ తారీకు లోగా తమ షాపులు మరియు నేమ్ బోర్డులను వెనక్కి జరుపుకోవాలని లేనియెడల ఒక వెయ్యి రూపాయల జరిమానా మరియు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని, షాపు యజమానులందరూ గ్రామపంచాయతీకి సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వ్యాపారస్తులను కోరారు.

# పబ్లిక్ టాయిలెట్లు లేక మండల ప్రజల అవస్థలు

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 28:




అశ్వాపురం మండలకేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు లేక మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం అశ్వాపురం మండల కేంద్రానికి రెవిన్యూ కార్యాలయానికి, మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి, బ్యాంకుల వద్దకు ,పోలీస్ స్టేషన్ వద్దకు, సహకార సంఘాల వద్దకు వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. వారి వ్యక్తిగత అవసరాల రీత్యా మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని, చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వ్యక్తిగత పనుల కారణంగా ఇక్కడకు వచ్చే ప్రజలు ఇంటిదగ్గర బయలుదేరిన దగ్గరనుండి మళ్ళీ ఇంటికి చేరే వరకు సుమారు కొన్ని గంటల సమయం పడుతుంది. మామిళ్ళవాయి, మనుబోతుల పాడు వంటి గ్రామ ప్రజలకైతే ఇంకా ఎక్కువ సమయం పడుతోంది. ప్రస్తుత కాలంలో చాలా మంది ప్రజలకు బిపి, షుగర్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు లేకపోలేదు, వారి బాధ వర్ణనాతీతమని వ్యాధిగ్రస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి అశ్వాపురం మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారు కోరుతున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త జనవరి 28 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎంకార్యాలయంలో బుధవారం సింగరేణి బీసీ ఎంప్లాయిస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జి ఎం శ్రీనివాసాచారి, డీజీఎం (పర్సనల్ )సలగల రమేష్ , కేంద్ర కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, అన్ని గనులు డిపార్ట్మెంట్ నుంచి బీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లను ఆదుకోవాలి

- డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కొడాలి

అశ్వాపురం,ప్రభాతవార్త,జనవరి 28;



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరావు ఈరోజు అశ్వాపురంలో విలేకరులతో డీలర్స్ సమస్యలపై గురించి మాట్లాడుతూ గోదాం లో బియ్యం సరియైన తూకం తో ఇవ్వకపోవడం వల్ల తరుగు వస్తున్నందువల్ల డీలర్స్ ఇబ్బంది పడుతున్నారనిదీనిపై అధికారులు స్పందించి సరైన న్యాయం చేయగలరని, మరియు రెండు సవంత్సరాల ఆథరైజేషన్ ఐదు సంవత్సరాల వరకు రెన్యూవల్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను 300 కమిషన్ వెంటనే ఇవ్వాలని,ఐదు వేల గౌరవ వేతనం ఇవ్వాలని. రేషన్ డీలర్లను ఆదుకోవాలని,ప్రభుత్వాన్ని కోరారు.




# దశదిన కర్మల కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 28:



అశ్వాపురం మండలం సీనియర్ భవన నిర్మాణ కార్మిక నాయకుడు చింతల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా ఈ రోజు ఆయన దశదిన కర్మల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న దానం అభినందనీయం

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28:



ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మల మేడారం మహా జాతర పురస్కరించుకుని మణుగూరు మండలంలోని మినీ మేడారం తోగుడెం గ్రామం వద్ద మణుగూరు వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, మణుగూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దోసపాటి వెంకటెశ్వరరావు ఆధ్వర్యంలో ఇలాంటి మహత్తర కార్యక్రమం చేపట్టి వేలాది మందికి అన్నప్రసాదం అందించడం హర్షణీయం అని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఇలాంటి సేవలు చేయాలన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే మేడారం జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు అన్నదానం చేయడం పట్ల వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, మండల పట్టణ ప్రతినిధుల సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు, మణుగూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు కొల్లూరి గౌరీ శంకర్, సెక్రటరీ సముద్రాల కిషోర్, ట్రెజరర్ సూర్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి రాము, శివకామేశ్వరి గ్రూప్ డైరెక్టర్, వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, వాసవీక్లబ్ ప్రతినిధులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథ గుప్తా, చిట్టూరి శేషుకుమార్, చిత్తలూరి రమేష్, మోహన్ రావు, దుగ్గి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రూల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుదాం చంద్ర అరుణ

ఇల్లందు అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ఇల్లందు పార్టీ ముఖ్యుల సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేంద్ర పర్యవేక్షణ, బడ్జెట్ నియంత్రణ కలిగిన విబిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టింధన్నారు. దీని మూలాన గ్రామీణ పేదలపై, ముఖ్యంగా గ్రామీణ మహిళలపై ప్రకటించిన యుద్ధం వంటిదనీ తెలిపారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిపై జరిగిన దాడి కూడా. ఇది ఒకవైపు అధికారాన్ని కేంద్రం చేతుల్లో కేంద్రీకరిస్తుండగా, మరోవైపు రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపుతోంది. జిరాంజి అమలులో గ్రామసభలను బలహీనపరుస్తోందన్నారు.కార్మిక వ్యతిరేకమైనవి నాలుగు లేబర్ కోడ్స్ రూల్స్ తీసుకువచ్చి కార్మికులకు సమ్మె హక్కు లేకుండా, 8 గంటల పని దినం లేకుండా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు ఏ హక్కులు లేకుండా మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పి వాటి అమలుకు



పూనుకోవడం అత్యంత దుర్మార్గమైనదని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 8న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొని మోడీ తీసుకువచ్చిన జీరాంజీ బిల్లు, లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకునే విధంగా వీధుల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కె పృథ్వి, పార్టీ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, పట్టణ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రఘు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# గురువుకే గౌరవం.. నామా నాయక్ అరుదైన రికార్డు!

**- వరుసగా 15 ఏళ్లు.. అదే పట్టుదల.. అదే పురస్కారం!**

**- చెన్నంగులగడ్డ ఆశ్రమ స్కూల్‌లో సన్మానం**

ఇల్లందు, జనవరి 28, ప్రభాతవార్త:



ఆయన అడుగుపెడితే అక్షరం వెలుగుతుంది.. ఆయన బోధిస్తే విద్యార్థి భవిష్యత్తు మెరుస్తుంది. ఆ నిరంతర విద్యా యజ్ఞానికి గుర్తింపుగా బానోత్ నామా నాయక్ మరోసారి జిల్లా స్థాయిలో సత్తా చాటారు. ఇల్లందు మండలంలోని చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా (పీజీ హెచ్ యం) సేవలందిస్తున్న బానోత్ నామా నాయక్ గణతంత్ర దినోత్సవం రోజున ఖిబెస్ట్ టీచర్ఖి అవార్డును అందుకున్నారు.బానోత్ నామా నాయక్ చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశా77వ గణతంత్ర వేడుకల్లో ఖిఉత్తమ ఉపాధ్యాయుడుఖి ప్రశంసా పత్రంజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా వరుసగా 15వ సారి ప్రతిష్టాత్మక అవార్డు కైవసం చేసుకోవడం అయన పనితనం, కృషి, అంకితభావానికి నిలువుటద్దమనే చెప్పొచ్చు. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం, క్రమశిక్షణ, పాఠశాల రూపురేఖలను మార్చడంలో నామా నాయక్ తన మార్క్ చాటుకున్నారు. ఒకే వ్యక్తి వరుసగా 15 సంవత్సరాల



పాటు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం అంటే అది ఆయన అంకితభావానికి, వృత్తి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శననేది వాస్తవం. సోమవారం కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన సన్మానం అందుకుంటున్నప్పుడు సభాప్రాంగణం చప్పట్లతో మారుమోగిపోయింది.

**- పాఠశాలలో సంబరాలు శిష్యుల నీరాజనాలు:**

అవార్డు గ్రహీత బానోత్ నామా నాయక్ పాఠశాలకు చేరుకోగానే అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. తమ ప్రియతమ హెడ్ మాస్టర్ సాధించిన ఈ ఘనతను చూసి విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించింది. "ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. నా విద్యార్థుల విజయమే నాకు అసలైన పురస్కారం."

**- బానోత్ నామా నాయక్, ప్రధానోపాధ్యాయులు**

ఒక సామాన్య ఉపాధ్యాయుడి నుండి 15 సార్లు అవార్డు గ్రహీతగా ఎదిగిన నామా నాయక్ ప్రయాణం మీ అందరికీ ఒక పాఠం.ఒక్కసారి గెలవడం ముఖ్యం కాదు, గెలుపును నిలబెట్టుకోవడం గొప్ప చేసే పనిని దైవంగా భావిస్తే గుర్తింపు ఆటోమేటిక్‌గా వస్తుంది.

# కనకదుర్గ దేవస్థానంలో ఫిబ్రవరి 1న చండీహోమం

పాల్వంచ టౌన్,జనవరి 28,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం -జగన్నాధపురం గ్రామ పరిధిలోని కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 1,2026 (ఆదివారం) రోజున చండీహోమం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలుగుతాయని,ఆర్థిక ఇబ్బందులు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు పేర్కొంటున్నాయని తెలిపారు. హోమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా లేదా అదే రోజున రూ. 2,516/ చెల్లించి టికెట్ తీసుకొని తమ గోత్రనామాలను నమోదు చేసుకోవాలని సూచించారు.చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదంతో పాటు ఉచిత అన్నప్రసాదం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమం నిర్వహించే సౌకర్యం కూడా ఉందన్నారు. హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించాల్సి ఉంటుందని,పురుషులు ధోతి, కండువా,మహిళలు చీర ధరించాలని తెలిపారు.

# కారెక్కిన "భీమా" దంపతులు...

**- కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ తీర్థం..**

**కొత్తగూడెం, జనవరి 28 ప్రభాతవార్త:** కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో తాజా మాజీలు రాజకీయ భవిష్యత్తు కోసం... ప్రస్తుతం తామున్న పార్టీ నుంచి టికెట్ ఆశించి నిరాశకు గురైన వారు ఇతర పార్టీలోకి చేరుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకుడు భీమా శ్రీధర్, మాజీ కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్టు ఆశించిన దక్కకపోవడంతో తమ రాజకీయ భవిష్యత్తు కోసం దంపతులు ఇద్దరు గులాబి పార్టీలోకి చేరారు ఈ మేరకు హైదరాబాదులో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి కార్పొరేట్ స్థానానికి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందులో మొదలైన ఎన్నికల సందడి

**- తొలి నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థిగా నాయిని హైమావతి నామినేషన్**

ఇల్లందుఅర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థిని బరిలోకి దింపింది. 6వ వార్డు నుండి తొలి అడుగుఇల్లందు మున్సిపాలిటీలోని 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నాయిని హైమావతి (భర్త సైదులు) తన నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళిన ఆమె, ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా వార్డులో బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఇల్లందు అసెంబ్లీ కన్వీనర్ బాలగని గోపికృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి లక్ష్యంగా బిజెపి అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# కార్మిక చట్టాల రక్షణకై కదం తొక్కండి

**- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి**

ములకలపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పిలుపునిచ్చారు. బుధవారం ములకలపల్లి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు కార్మిక వాడల్లో సమ్మె నోటీసులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ వి. విజయరాజుకు నోటీసు అందజేసిన అనంతరం నిమ్మల మధు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండించారు. 8 గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల పని దినాన్ని అమలు చేయాలని చూడటం కార్మికుల శ్రమను దోచుకోవడమేనని ధ్వజమెత్తారు.

**- ఐక్య పోరాటాలకు సిద్ధం**

కార్మిక హక్కులను కాలరాస్తే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఐక్యంగా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. కార్మికులకు ఉరితాడులా మారిన ఈ లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు, కర్షకులు అందరూ కలిసికట్టుగా ఈ పోరాటంలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కుల శ్రీను, మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, వర్క రుక్మధరావు, వగ్గేల దారయ్య,ఆశా వర్కర్ యూనియన్ నాయకురాళ్లు నున్నా లక్షి ్మ, పుష్ప, నాగలక్షి ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

### కౌన్సిలర్‌తో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న 22 మంది కౌన్సిలర్లు కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. గత ఎన్నికల్లో ఎదురైన లోటుపాట్లను విశ్లేషిస్తూ, వాటిని సరిదిద్దుకునే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి కార్యకర్త వార్డు స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, ప్రజల సమస్యలను



పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రజల నమ్మకమే మా బలం. ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి అశ్వారావుపేట ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలి. అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడమే మన లక్ష్యం" అని పిలుపునిచ్చారు. అనంతరం వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి సందర్శనలు, కాలనీ స్థాయి సమావేశాలు, వార్డు కమిటీలతో చర్చలు నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసం కారణంగా ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ, వారి అనుభవం, సేవలను పార్టీ బలోపేతానికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన వ్యాపారులను కఠినంగా శిక్షించండి

### అఖిల భారత ఐక్య రైతు సంఘ నాయకుల డిమాండ్

*దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:*

నకిలీ విత్తన అక్రమ వ్యాపారులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర వెంకన్న, అమర్ల పూడి రాములు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమ వ్యాపారులను కఠినంగా శిక్షించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రైతు ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా బండ గొండ, బూనీరు గ్రామాలలో కోటి రూపాయల విలువగల నకిలీ పత్తి విత్తనాలు బయట పడ్డాయి అని అన్నారు ఇలా రాష్ట్రంలో ఈ సంవత్సరం పలు చోట్ల వెలుగులోకి వచ్చాయని వారు అన్నారు. ఈ పరిస్థితి ఎంతో కాలం నుంచి కొనసాగటం సాధారణమైపోయిందని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు రైతు వ్యతిరేక విధానాలే కారణమని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. అందుకని బలమైన రైతు అనుకూల చట్టాలు చేయాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని, విత్తన చట్టాన్ని చేయాలని, ప్రస్తుతం ముసాయిదాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేట్ అనుకూల విత్తన చట్టాన్ని రద్దు చేయాలని అప్పుడే నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారులను అరికట్టగలమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# ఉత్సాహంగా సిఎం కప్ మండల స్థాయి పోటీలు

*దమ్మపేట, జనవరి 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం మండల స్థాయి సిఎం కప్



2026 పోటీలు ఉత్సాహంగా జరిగాయి. మండలంలోని దమ్మపేట, గండుగులపల్లి, పార్కెలగండి, పెద్దగూడెం క్లష్టర్‌లకు సంబంధించిన క్రీడాకారులకు స్థానిక ట్రైబెల్ వెల్ఫేర్‌లో పోటీలు జరగ్గా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని పోటీలను ప్రారంభించారు. కాగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రనాద్, ఎంఇఓ కీసరి లక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ వీరాస్వామి, ఎసఐ సాయి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:*

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా




వ్యతిరేక కార్మిక మహిళా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక పోకడలు అమలు చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా విబిజి రాంజీ అనే పేరుతో కొత్త చట్టానికి రూపకల్పన చేసిందని దీనివల్ల ఉపాధి కార్మికులు ప్రధానంగా మహిళలు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, బాడిశ లక్ష్మణరావు, భూలక్ష్మి, జుజ్జూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్‌ల ప్రక్రియ

### మొదటి రోజు మూడు నామినేషన్‌లు దాఖలు

### నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. తొలిరోజు మొత్తం 22 వార్డులకు మూడు నామినేషన్‌లు దాఖలయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వీరిలో 3వ వార్డు నుండి బిఆరఎస్ పార్టీ బలపర్చిన యుఎస్ ప్రకాషరావు, బిజెపి బలపర్చిన రాయుడు ఆంజనేయులు, 22వ వార్డుకు బిజెపి అభ్యర్థి నార్లపాటి వీరాంజనేయులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇదిలా ఉండగా ఎసఐ యయాతి రాజు ఆధ్వర్యంలో నామినేషన్ సెంటర్‌ల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.








# ప్రాణాపాయ స్థితిలో సోబుల సాయికుమార్ దాతల సహాయం కోసం ఎదురుచూపులు

*దమ్మపేట రూరల్ జనవరి 28 ప్రభాతవార్త :*

ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న దమ్మపేటకు చెందిన సోబుల సాయి కుమార్ తలలో రక్తం గడ్డ కట్టి ప్రాణ పాయ స్థితిలో ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆటో నడుపుతూ దమ్మపేట



అర్బన్ కాలనీలో ఇద్దరు చంటి పిల్లలతో జీవనం సాగిస్తున్న సోబుల సాయి కుమార్ ది నిరుపేద కుటుంబం. తలలో రక్తం గడ్డ కట్టడంతో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సకు రూ :3 లక్షల వరకు అవసరం అవడంతో నిస్సహాయ స్థితిలో ఆ కుటుంబం ఉంది. అందిన వరకు అప్పులు చేశామని తమ చేతులో చిల్లి గవ్వలేదని తండ్రి వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్సకు రూ :3 లక్షల వరకు అవసరమని దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నామని తండ్రి వెంకటేశ్వరావు విలపించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన కొడుకుని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తండ్రి వెంకటేశ్వరరావు కోరారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకొనే వారు 7396504903, నెంబర్ కు ఫోన్ పే ద్వారా గాని, నేరుగా గాని సహాయం చేయాలని కోరారు. చావు బ్రతుకుల్లో ఉన్న తన బిడ్డకు పునర్జన్మ ప్రసాదించాలని వేడుకున్నారు.

# బిఆరఎస్ పేట ఎన్నికల సమన్వయకర్తగా ఉప్పల వెంకటరమణ

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఎన్నికల బిఆరఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఉప్పల వెంకటరమణని పార్టీ అధిష్టానం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉప్పల వెంకటరమణ బుధవారం స్థానిక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పట్టణంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో పోటీ చేయబోయే అభ్యర్థులను ఆయన పరిచయం చేసుకుని, వారితో ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీపై బిఆరఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో మెచ్చా నాగేశ్వరరావు కృషితో అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారిందని 100 పడకల ఆసుపత్రి, ఆర్టీవో ఆఫీస్, సెంట్రల్ లైటింగ్, డిగ్రీ కాలేజీ వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ పార్టీ తరుపున పోటీ చేసే వారు అందరూ విజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసేద్దాం...??

**ఆ తర్వాతే బీఫామ్ కోసం ప్రయత్నాలు**

**మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సై అంటున్న ఆశావాహులు**

**అభ్యర్థుల ఎంపికపై పార్టీలో కసరత్తు**

**ఉపసంహరణ నాటికి బీఫామ్ ఇస్తేనే పార్టీ అభ్యర్థి**

*వైరా టౌన్ జనవరి 28 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ నగారా మోగటంతో పోటీకి సై అంటున్న ఆశావాహుల్లో సందడి నెలకొంది అధికారికంగా ఏ పార్టీ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకున్నా తొలుత నామినేషన్ వేసి ఆపై బీఫామ్ కోసం ప్రయత్నం చేద్దామని భావనతో పలువురు సిద్ధమవుతున్నారు.నామినేషన్ దాఖలకు మూడు రోజులు సమయమే ఇవ్వడంతో అందుకు అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఆశావాహుల మధ్య పోటా పోటీమునిసిపాలిటీలోని పలు వార్డుల్లో పోటీకి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ లో ఎక్కువమంది సిద్ధమవుతున్నారు. ఒక్కో వార్డు నుంచి ముగ్గురు నలుగురు తామే బరిలో ఉంటామని చెబుతుండటం ఇంకొన్ని వార్డుల్లో అభ్యర్థులు కొరత ఉండటంతో పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అంతేకాక పొత్తుల ప్రక్రియ కూడా కొలిక్కి రాలేదు. మున్సిపాలిటీ పలు వార్డుల్లో సిపిఎం పార్టీ పొత్తుతో ముందుకెళుతున్నట్టు చెబుతున్న ఇంకా ఓ కొలిక్కి రాలేదు.బలమైన వారికే నామినేషన్ వేసిన పార్టీ నుంచి బి ఫామ్ అందితేనే ఆ పార్టీ గుర్తు దక్కుతుంది దీంతో నామినేషన్ వేయడానికి ఆశావాహులు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఏ వార్డుల్లో ఎవరు పార్టీ అభ్యర్థి అనేది నామినేషన్ ఉపసంహరణ తోనే తేలనుంది. దీంతో తొలుత నామినేషన్ వేద్దాం ఆపై చివరి వరకు బీఫామ్ కోసం ప్రయత్నాలు చేయాలనే ఆలోచనలో పలువురు ఉన్నారు ఇప్పటికే వార్డుల వారీగా బలమైన అభ్యర్థులు ఎవరన్నది కాంగ్రెస్ పార్టీ సర్వే చేయించినట్లు తెలుస్తోంది. ఈ సర్వేల ప్రకారమే అంగ ఆర్థిక జనబలం ఉన్నవారికి బీఫామ్ ఇవ్వనున్నట్లు సమాచారం. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో భారాస పార్టీ పరిస్థితి కూడా ఇలానే ఉంది దీంతో బలం ఉందనుకునే వారినే బరిలోకి దింపేలా సిద్ధమవుతోంది అంతా వారం లోగానే ఈనెల 30 వరకు నామినేషన్ స్వీకరణ ఆ తర్వాత పరిశీలన అభ్యంతరాలు ఉపసంహరణల ప్రక్రియ ఉంటుంది. వచ్చేనెల మూడు వరకు నామినేషన్ ఉపసహారణకు గడువు ఉంది అప్పటివరకు బీఫామ్ ఇచ్చే అవకాశం ఉన్నందున పార్టీలు తేల్చే వరకు అభ్యర్థి ఎవరో వేచి చూడక తప్పదు. మొత్తంగా వారం లోపలే ప్రక్రియ ముగియ నుండడంతో పార్టీలకు సవాల్ గా మారనుంది. ఆశావాహులు ఎక్కువ మంది నామినేషన్ వేస్తే వీరిలో పార్టీ అభ్యర్థిని తేల్చటం మిగతా వారిని బుజ్జగించి ఉపసంహరింప చేయడం కత్తి మీద స్వాముల మారే అవకాశం ఉంది. కలిసొస్తే ప్రచారం షెడ్యూల్ విడుదలైన నుంచి నామినేషన్ల సేకరణ మొదలు కానున్నడంతో అభ్యర్థులను ఎంపిక కోసం పార్టీలకు సమయం లేనట్టే అంతేకాక మూడు రోజులే నామినేషన్లు స్వీకరించనున్నారు.మొదట రోజె పార్టీబి ఫామ్ తో నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు 12 రోజులు పాటు ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. అందుకే పార్టీలు కూడా అభ్యర్థులను త్వరగా నిర్ణయించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఇదే సమయానికి టిక్కెట్ రాని ఆశావాహులను నచ్చజెప్పేందుకుకూడాసిద్ధమవుతున్నారు.వార్డు సభ్యుల నామినేషన్ సమయంలోనామినేషన్ కోసం నిర్దేశించబడిన ఫారం టు అభ్యర్థి మరియు ప్రపోజల్ పేరును సూచించే లేటెస్ట్ ఓటర్ లిస్టు పేజీ జిరాక్స్ కాపీ లు ఎస్సీ ఎస్టీ మరియు బీసీ అభ్యర్థుల కులము సర్టిఫికెట్ లేదా నామినేషన్ పత్రం పార్ట్ 3 లో డిప్యూటీ తాహసిల్దార్ స్థాయికి తక్కువ కానీ అధికారి సంతకం పూర్తిచేసిన ఇద్దరు సాక్షుల సంతకంతో కూడిన స్వీయ ధ్రువీకరణ పత్రం. ఎన్నికల ఖాతా నిర్వహణకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ లేటెస్ట్ ఖాతా పుస్తకం యొక్క జిరాక్స్ కాపీ" నామినేషన్ ఫీజు జనరల్ అభ్యర్థులకు 2500 మరియు "ఎస్టీ ఎస్సీ బీసీ కుల దృవీకరణ సమర్పించిన అభ్యర్థులకు 1250 రూపాయలు" మున్సిపాలిటీ నో డ్యూ సర్టిఫికెట్, పార్టీ తరపున పోటీ చేయు అభ్యర్థుల బీఫామ్ మరియు అభ్యర్థి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మరియు ఫోటోలు, వైరా మున్సిపాలిటీ లో 20 వార్డులు.41 పోలింగ్ కేంద్రాలు 24.689 మంది ఓటర్లు పురుషులు 11.696 మహిళలు 12.991 ఇతరులు రెండు మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం జనరల్ మహిళ రిజర్వుడ్ ఈనెల 30 వరకు నామినేషన్ సేకరణ 31 స్క్రూట్ ని ఫిబ్రవరి 11 ఎన్నికలు 13న ఫలితాలు.






## వైరా మున్సిపల్ పోరులో మొదటి రోజు రెండు నామినేషన్లు

*వైర టౌన్ జనవరి 28 (ప్రభాతవార్త)*

ఈ నెల 11 న జరగనున్న వైరా పురపాలక సంఘం ఎన్నికల్లో మొదటి రోజు రెండు నామినేషన్లు వేశారు. రెండవ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ



అభ్యర్థి గా తిరుపతి శివకుమారి, 11 వ వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా దొంతి బోయిన వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేశారు. తాసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రభుత్వ పశువుల ఆసుపత్రి సమీపం లోని రైతు శిక్షణా కేంద్రంలో నామినేషన్లు వేసేందుకు ఏర్పాటు చేశారు. 28,29,30 తేదీలలో నామినేషన్ లు వేయవలసి ఉండగా మొదటి రోజు ఇద్దరు బి ఆర్ ఎస్ పార్టీ నుండే నామినేషన్లు వేశారు.

## వైరా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, జెడ్ పి సి ఈ ఓ

*వైరా టౌన్ జనవరి 28 (ప్రభాతవార్త)*

ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ శ్రీజ, జడ్ పి సి ఈ ఓ దీక్షా రైనా లు సందర్శించి



రిటర్నింగ్ అధికారుల కు తగిన సూచనలు ఇచ్చారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జార కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద కల్పించిన వసతుల ను వారు పరిశీలించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*కారేపల్లి: జనవరి 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సతీష్ కు24వేలరూపాయలు,కారేపల్లికి చెందిన తనకం నవీన్ కు 24 వేల



రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సిఫారసుతోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందినట్లు తెలిపారు.

## పెన్షన్ హక్కును కాపాడుకుందాం

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సదస్సులో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య**

*వైరా టౌన్ జనవరి 28 (ప్రభాతవార్త)*

రిటైర్డ్ ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ భిక్ష కాదని అది పెన్షనర్ల హక్కు అని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అన్నారు. వైరాలోని దత్త సాయి కళ్యాణ మండపంలో జరిగిన పెన్షనర్ల సదస్సు వైరా శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్ భారాన్ని నిలిపివేయాలని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళన చేపడుతుందని తెలిపారు. పెన్షనర్ల విభజన కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకుంటామని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు 2024 మార్చి నుండి ఇవ్వవలసిన ప్రయోజనాలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెన్షనర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొందరు మరణించారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు 30 సంవత్సరములు పైగా ప్రభుత్వానికి సేవ చేశారని ఉద్యోగ సమయంలో దాచుకున్న ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేయటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని పెన్షనర్లకు ఇవ్వవలసిన ఆరోగ్య కార్డులను అన్ని ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా చూడవలసిన ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఉద్యోగుల సహకారంతోనే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలో పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పెన్షనలకు రావాల్సిన రాయితీలను పెండింగ్లోని సమస్యలను పరిష్కరించకపోతే దాని పర్యవసానం ప్రభుత్వం మీద పడుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖలు చర్చలకు పిలిచి పెండింగ్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సదస్సులో ఖమ్మం జిల్లా ఖజానా అధికారి వై శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచంద్రరావు, వైరా ఎస్ టి ఓ డి యల్లయ్య టి ఎన్ జి ఓ ఏ వైరా డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, మధిర మండల శాఖ అధ్యక్షులు అబ్రహం, వైరా ఎస్బిఐ టౌన్ బ్రాంచ్ మేనేజర్ బి కోటేశ్వరరావు, వైరా మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు కృష్ణయ్య సూరి, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.కె వలిజాన్, ఉపాధ్యక్షులు పెంటయ్య, సరస్వతి, కార్యదర్శులు సుబ్బయ్య, సి హెచ్ ఎస్ వి ప్రసాద్, శారదదేవి, జిల్లా కౌన్సిలర్లు కృష్ణారావు,పొన్నం నరసింహారావు, కొంగర నాగేశ్వరరావు, సాయిబాబు,పిచ్చిరెడ్డి,భోగేశ్వరరావు, జాన్, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లకు, పూర్వ మండల శాఖ బాధ్యులకు గౌరవ ఆత్మీయ అతిధులచే సన్మాన కార్యక్రమం నిర్వహించడమైనది.



# సాయిస్ఫూర్తి కళాశాలలో ఈఏపీ సెట్ 2026, నమూనా ప్రవేశ పరీక్ష..

**సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బీ గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఈఏప్ సెట్ నమూనా2026 పరీక్షకు విశేష స్పందన లభించింది. గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గం స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల యం.పి. సి,విద్యార్థినీ, విద్యార్థులకు సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో నమూనా ఈ ఈఏప్ సెట్2026 పరీక్ష బుధవారం నిర్వహించటం జరిగింది. సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది వ్యయప్రయాసలతో నేటి విద్యార్థినీ, విద్యార్థుల కు టెక్నికల్ విద్యపై అవగాహన కల్పించాలనే పట్టుదలతో ఈ నమూనా2026 ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షను(బహూళైచ్ఛిక) విధానంలో నిర్వహించారు. పరీక్ష విధానం గణితం80 బిట్స్, 80 మార్కులు, రసాయన శాస్త్రం 40 బిట్స్, 40 మార్కులు, భౌతిక శాస్త్రం 40 బిట్స్,40 మార్కులు, మొత్తం:160 బిట్స్ 160 మార్కులు, 180 నిమిషాలుగా ప్రవేశ పరీక్ష నిర్వహించబడినదని కళాశాల నమూనా ఈఏప్ సెట్2026 ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష కన్వీనర్ కళాశాల ఈఈఈ విభాగాధిపతి కోట.రామకృష్ణప్రసాద్ వ్యవహరిస్తూ వివరాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు తమనైపుణ్యాలను పరీక్షి ంచుకోవడంతోపాటు తమకు పరీక్షల యందు ఉన్న బిడియం, భయం ఉండవని ఆమెవివరించారు .విద్యార్థినీ,విద్యార్థులు పట్టుదలతో



చదువుకొని అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: పూటుకూరి. శేషారత్నకుమారి సెల్నెంబర్:9963084558,కళాశాల అడ్మిషన్స్ ఇన్చార్జ్కోట. రామకృష్ణప్రసాద్ మొబైల్నెంబర్:9642621363 ని సంప్రదించగలరు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి. అన్విద వర్చువల్ రియాలిటీ సిస్టమ్ ద్వారా విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి కళాశాల అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది ఇంటర్మీడియట్ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల సందడి...

**- తొలి రోజు మూడు నామినేషన్ల దాఖలు...**

**సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త:**





రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయటంతో సత్తుపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో జరుగుతున్న ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం బుధవారం నుండి ప్రారంభం అవటంతో తొలి రోజు బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ 14 వావార్డు కౌన్సిలర్గా రిటర్నింగ్ అధికారికినామినేషన్లు దాఖలు చేశారు. అలాగే మూడో వార్డు కి కౌన్సిలర్ గామహేష్ సతీమణి కూసంపూడి మాధురి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బిజెపి పార్టీ నుండి 21వ వార్డుకు నామినేషన్ లు దాఖలు కావడంతో సత్తుపల్లిలో బుధవారం నుంచి మున్సిపల్ ఎన్నికల సందడే ప్రారంభమైంది. నామినేషన్ ల దాఖలు చేయటానికి ఇంకా రెండు రోజులే వ్యవధి ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ ,బిఆర్ఎస్, లకు చెందిన పార్టీల అభ్యర్థులను రంగంలోకి దించేందుకు సిద్ధం చేసి పోటీ చేసే వ్యక్తులు యొక్క తిధి, నక్షత్రాలు, ముహూర్త బలం కోసం గురువారం ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనట్లు అయ పార్టీ వర్గాలు తెలిపారు.

**- మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు...**

మున్సిపాలిటీలోని 23 వార్డుల లకు వచ్చే నెల 11 జరగనున్న ఎన్నికల దుస్టియ నామినేషన్ ల దాఖలు చేయడానికి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా 8 కౌంటర్లను ఏర్పాటు చేసి ఎనిమిది మంది రిటర్నింగ్ అధికారులనునియమించినట్లు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. నామినేషన్ల పర్వం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ ప్రక్రియలో నామినేషన్ లో దాఖలు చేయటానికి వచ్చే వారిని లోనకి పోటీ చేసే వ్యక్తితోముగ్గురుని మాత్రమే అనుమతించటం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. కౌన్సిలర్ గా పోటీ చేసే ప్రతి వ్యక్తి మున్సిపాలిటీలోని ఎటువంటి బకాయి లు లేకుండా క్లియరెన్స్ సర్టిఫికెట్ పొంది ఉండాలని, ఎన్నికల అయేంతవరకు144 సెక్షన్ అమల్లో ఉన్నదని, ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని పార్టీలకు చెందిన వారు, అన్ని వర్గాలకు చెందినప్రజలుసహకరించాలని కమిషనర్ నరసింహం కోరుతున్నారు.

**- నేడు నామినేషన్ దాఖలు చేయ నున్న ప్రధాన పార్టీలు**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కేవలం ఒక్కరోజే మిగిలి ఉండటంతో గురువారం నాడు అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, పార్టీలనుండి ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనట్టు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా బిజెపి పార్టీ కూడా అన్ని వార్డులకు సొంతంగా పోటీ చేయాలని ఆ పార్టీవర్గాలవారుపేర్కొంటున్నా దుష్ట్యా ఆ పార్టీకి చెందిన వారు కూడా నేడు నామినేషన్ లు దాఖలు చేయడానికి సిద్ధమైనట్లు ఆ పార్టీ వర్గీయులు తెలిపారు. నేడు మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ లు ప్రధాన పార్టీలు చెందినవారు పోటా పోటీగా దాఖ లు చేయనున్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఓటర్లు సహకరించాలి

**- ఎస్ఐ డి.హరిక**



కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు ఓటర్లు సహకరించాలని ఎస్ఐ డి హరిత ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎస్సై మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే ఎన్నికలకు గాను ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ డి హరిత తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు ఓటర్లు సహకరించాలని ఓటర్లను కోరారు. ఉల్లంఘిస్తే ఎవరినైనా ఎలాంటి వారినైనా వదిలేది లేదని అన్నారు. కల్లూరు పట్టణంలోని మూడు నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని ఎంపీడీవో కార్యాలయం, రైతు వేదిక, స్త్రీ శక్తి భవనం, లలో నామినేషన్ ప్రక్రియ మూడు రోజులపాటు జరుగుతాయని మూడో తేదీ తిరస్కరణ అదే రోజు నుంచి ప్రచారం మొదలవుతుందని 11 పోలింగ్ అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ప్రతిష్టాత్మక వార్డులలో బందోబస్తు అధికంగా ఉంటుందని, అదేవిధంగా సిసి నిఘా లో నామినేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అనుక్షణం ప్రతిక్షణం నిఘా ఉంటుందని ఎస్ఐ వివరించారు.




# గంగారంలో సీఎం కప్ క్రీడలు పోటీలు..

**సత్తుపల్లి జనవరి 28 ప్రభాతవార్త:**



సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మండల పరిధిలోని గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన తేడా పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడలు నిర్వహించగా ఈ ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్, (అమ్ములు) రామ గోవిందాపురం సర్పంచ్ మంద పాటి మోనిక రెడ్డి, గంగారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతిలు బహుమతులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోనాగేశ్వరరావు ,ఎంఈఓ నక్క రాజేశ్వరరావు ,ఎం పి ఓ జోత్స్న దేవి, పాఠశాల హెచ్ఎం జయరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సమ్మె నోటీస్

**కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త :**



కార్మికులకు నష్టాన్ని కలిగించేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులందరూ పాల్గొంటున్నట్లు తెలియజేస్తూ ఎంపీడీవో డిచంద్రశేఖర్ కు గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య, నాయకులు ఖమ్మం జిల్లా ఉపాధి హామీ నాయకులు దండు ఆదినారాయణ, వేము రాంబాబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు, కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు దామాల దయాకర్ రావు, కల్లూరు మండల పంచాయితీ ఏఐటియుసి మండల అధ్యక్షులు మాగంటి రాజశేఖర్, ఉపాధ్యక్షులు జాన్పాటి మల్లేష్, కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో ముగిసిన వాగ్గేయకారోత్సవాలు

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో భక్త రామదాసు 393 వ జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాలు 23 నుండి ప్రారంభమై సమాప్తమైనాయి. ఇందులో పాలుపంచుకుని కార్యక్రమాలను విజయవంతం చేసిన కళాకారులు అందరికీ దేవస్థానం ఈవో కే.దామోదర్ రావు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న కాలంలో మరింత ఘనంగా వాగ్గేయకారోత్సవాలను జరుపుతామని తెలియజేశారు. అదే ప్రకారంగా వాగ్గేయ కారోత్సవాల విజయంలో శ్రమించిన ప్రతి ఒక్క ఉద్యోగికి ప్రశంసలను అందించారు.అదేవిధంగా వాగ్గేయకారోత్సవాల ప్రచారంలో సహకరించిన మీడియా మిత్రులకు సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు.

## నిరుపేద కుటుంబాలకు కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్

### నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*నేలకొండపల్లి జనవరి 28 (ప్రభాతవార్త):*

నిరుపేద కుటుంబాలకు కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులు



సద్వినియోగం చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 96 మంది లబ్దిదారులకు రూ.36,77,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో లబ్దిదారులకు ఆర్థిక వెసులుబాటు కల్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, పసుపులేటి శ్రీలత, ఉపేందర్, రాయపూడి నవీన్, బచ్చలకూరి నాగరాజు, నల్లాని మల్లిఖార్జునరావు, వేగినాటి లక్ష్మీ నర్సయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ, కడియాల నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు కొలికపోగు ఉప్పలమ్మ సీతారాములు, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, రామకృష్ణ, రామారావు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించండి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త):*

హాస్పిటల్ కు వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. హాస్పిటల్ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. బుధవారం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం, చెరువుమాధారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు. హాస్పిటల్స్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.15 లక్షలతో పూర్తి చేసిన పనులను ఆమె పరిశీలించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు, గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో విద్యుత్ సమస్య ను తీర్చేందుకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. చెరువుమాధారం హాస్పిటల్ లో నిర్మిస్తున్న షెడ్ పనులను ఫిబ్రవరి రెండో వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు స్థానిక గ్రామస్తులు బట్టపోతుల ప్రకాషం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్, మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల పిఆర్ ఏఈ ప్రసాద్, హాస్పిటల్స్ వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ శ్రావణ్ కుమార్, నేలకొండపల్లి, చెరువుమాధారం గ్రామ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, అమరగాని యల్లయ్య, స్థానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్, వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ సన, సిహెచ్ఓ శాంత కుమారి, హెచ్ఈఓ లు చంద్రశేఖర్, బి.వీరన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్



## మొక్కల పెంపకంలో దిట్ట

### ఏన్కూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ధారావతు కృష్ణ.

*ఏన్కూరు, జనవరి 28, (ప్రభాతవార్త) :*

మొక్కలు పెంచడం కొంతమందికి అభిరుచి.అధికారి అయిన అభిరుచిని మా త్రం మానలేదు..దానికి తార్కానమే గ్రామపంచాయతీ కార్యదర్శి ధారావతు కృష్ణ.మండల కేంద్రమైన ఏనుకూరు గ్రామపంచాయతీకి సర్పంచ్ లేకపోవడం తో అన్ని అభివృద్ధి పనులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ధారావతు కృష్ణ ప్ర త్యేక దృష్టి పెట్టారు.దానిలో భాగంగానే..ఏన్కూరు డివైడర్ లపై ఉన్న మొక్క లకు దగ్గర ఉండి సిబ్బందిచే ప్రతిరోజు నీరు




పట్టిస్తున్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కల పెంపకం మరియు వాటికి నీరు పోయడం అనేది తెలంగా ణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం అత్యంత ముఖ్యమైన విధిగా ని ర్దేశించబడింది.గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కల సంరక్షణకు సంబంధించి 2025 నాటికి అమలులో ఉన్న ప్రధాన నిబంధనలు ఇక్కడ ఉన్నాయి:1.గ్రా మ పంచాయతీ బాధ్యతలు మొక్కల సంరక్షణ: గ్రామ పంచాయతీ పరిధిలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయడం మరియు ప్రతి మొక్క బతికేలా చూడటం గ్రామ ప్రథమ పౌరుడు అయినా సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రాథమిక బాధ్యత..85 శాతం మనుగడ రేటు: గ్రామ పంచాయతీ పరిధిలో నాటిన మొక్కల్లో కనీసం 85 శాతం మొక్కలు తప్ప నిసరిగా బ్రతికి ఉండాలి.లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసు కునే అవకాశం ఉంటుంది..గ్రీన్ బడ్జెట్: ప్రతి గ్రామ పంచాయతీ తమ వార్షిక బడ్జెట్లో 10 శాతం నిధులను తప్పనిసరిగా మొక్కల పెంపకం మరియు సంరక్షణ (గ్రీన్ బడ్జెట్)కోసం కేటాయించాలి.. 2.నీరు పోయడానికి ఏర్పాట్లుట్రాక్టర్లు మరియు ట్యాంకర్లు: మొక్కలకు నీరు పోయడానికి దాదాపు అన్ని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు మరియు నీటి ట్యాంకర్లను సమ కూర్చింది..సిబ్బంది (మల్టీ పర్పస్ వర్కర్స్ ):మొక్కలకు నీరు పోయడం..మొ క్కలలో కలుపు తీయడం మరియు వాటి సంరక్షణ కోసం ప్రతి గ్రామ పంచా యతీలో మల్టీ పర్పస్ వర్కర్లు పనిచేస్తారు..నీటి వనరులు : గ్రామ పంచాయ తీ పరిధిలోని వైకుంఠధామాలు..పల్లె ప్రకృతి వనాలు మరియు రహదారుల వెంట ఉన్న మొక్కలకు స్థానిక నీటి వనరుల ద్వారా నీటి సరఫరా జరుగు తుంది..3.ప్రజల భాగస్వామ్యం అండ్ నిబంధనలు..ప్రతి ఇంటికి ఆరు మొ క్కలు: ప్రతి ఇంటికి గ్రామ పంచాయతీ తరపున ఉచితంగా ఆరు మొక్కలు అందజేస్తారు..జరిమానా : ఇంటికి ఇచ్చిన మొక్కలను నిర్లక్ష్యం చేసి అవి చ నిపోతే..సదరు యజమానికి ఆ ఇంటి ఆస్తి పన్నుకు సమానమైన మొత్తాన్ని జరిమానాగా విధించే అధికారం పంచాయతీకి ఉంది.మరింత సమాచారం లేదా మీ గ్రామంలో మొక్కల సంరక్షణలో సమస్యలు ఉంటే..మీరు నేరుగా మీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా స్థానిక పంచాయతీ కార్యదర్శిని ని సంప్రదించవచ్చు.

## కామేపల్లి ఎంపీఓ ను సన్మానించిపంచాయతీ వర్కర్లు

*కామేపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండల పంచాయతీ అధికా రిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీవీఎస్ శాస్త్రిని మండల పరిధిలోని పం చాయతీ వర్కర్లు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి శాలువాతో సత్కరించా రు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు మేకల మల్లికార్జున రావు,శీలపాక శేషయ్య,బోడ వెంకటేష్, జర్పుల హేమ్లా, అనంత రాములు,తిలక్. సర్వయ్య, రాంబాబు,ఇసాక్, శ్రీను,రమేష్, వీరన్న,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.






## భద్రాద్రి రాముడు సన్నిధిలో అభినవ భక్తరామదాసు

### పగిడికత్తుల శ్రీనుకు ఘనంగా సన్మానం

*నేలకొండపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త):*

అభినవ భక్త రామదాసుగా ప్రజల మన్ననలు పొందుతున్న పగిడికత్తుల శ్రీనుకు బుధవారం భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం సన్నిధిలో ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. భక్త రామదాసు 393 వ జయంతి వేడుకల సందర్భంగా పగిడికత్తుల శ్రీనుకు ఈ సన్మానం జరగటం విశేషం. నేలకొండపల్లి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా



విధులు నిర్వహిస్తున్న పగిడికత్తుల శ్రీనుకు పరమ భక్తాగ్రేసరుడైన భక్తరామదాసు అంటే ఎంతో గౌరవం, భక్తి భావం, అభిమానం మెండుగా ఉంది. దీంతో స్థానిక ప్రజలు, భక్తుల ప్రోత్సాహంతో నేలకొండపల్లి గ్రామం లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న భక్త రామదాసు జయంతి వేడుకల్లో భక్త రామదాసు వేషధారణతో పగిడికత్తుల శ్రీను అందరినీ అలరిస్తూ అభినవ భక్త రామదాసుగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత మూడేళ్లుగా నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందరం నందు మూడు రోజుల పాటు జరిగే భక్త రామదాసు జయంతి వేడుకల్లో పగిడికత్తుల శ్రీను భక్త రామదాసు వేషధారణతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నారు. అభినవ భక్త రామదాసుగా ప్రజలు, భక్తుల మన్ననలు పొందుతున్న పగిడికత్తుల శ్రీనుకు భద్రాద్రి దేవస్థానం వారు సన్మానించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా ఆర్డర్

*(ప్రభాతవార్త,ఖమ్మం రూరల్):*

ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా !!ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సీసీటీ ఎన్ ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు



# రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలు పాటించాలి



## సీజనల్ పంటలు పండిస్తూ ఆదాయ మార్గాలు పెంచుకోవాలి

### ఐటీడీఏ పీవో రాహుల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

ప్రస్తుత వ్యవసాయ విధానాలలో మార్పులు చోటు చేసుకోవడం వలన గిరిజన రైతులకు ఆశించినంత ఆదాయం సమకూరడం లేదని, మారుతున్న కాలాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలు వేసుకుని బి ఆర్ ఎల్ ఎఫ్ స్వయం ప్రతిపత్తి సంస్థ సభ్యుల సలహాలు సూచనలు పాటించి ఆదాయ మార్గాలు పెంచుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని కోయ నర్సాపురం, దబ్బనూతల, పాత నారాయణరావుపేట గ్రామాలలో భారత రూరల్ లవ్లీ హుడ్స్ ఫౌండేషన్ భారత ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాపించబడిన స్వయం ప్రతిపత్తి సంస్థ, ఫోకస్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా సెంటర్ పవర్ పీపుల్స్ ఫారెస్ట్రీ సంస్థ సభ్యులు దుమ్ముగూడెం మండలంలోని గిరిజన గ్రామాలలో రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ పంటలు పండించుకోవడం, చేపల పెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణం, న్యూట్రి గార్డెన్ మరియు గ్రామాలలోని రైతులకు అందిస్తున్న సేవలు గురించి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతులకు పలు సూచనలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సంస్థ సభ్యులు అందిస్తున్న సలహాలు సూచనలు పాటించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వ్యవసాయం చేసుకోవాలని అన్నారు సీజన్ ను బట్టి పంటలు వేసుకోవాలని, గిరిజన రైతులు ఎక్కువ శాతం ఆర్గానిక్ పంటలపైనే దృష్టి సారించి పండ్లు, కూరగాయలు, మునగ చెట్ల పెంపకం, చేపల పెంపకం వంటి జీవనోపాధికి సంబంధించిన వాటి మీదనే మక్కువ చూపాలని ఆయన అన్నారు గిరిజన రైతులకు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం విధానం ద్వారా పలు ఆదాయ వనరులు సమకూరుతాయని రైతులకు సూచించారు అనంతరం ఆయా గ్రామాలలోని గిరిజన రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని ఈ ప్రాజెక్టు ద్వారా అందే సేవలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం సమృద్ధి దిశగా ప్రణాళికల రూపొందించుకొని పంటలు పుష్కలంగా పండించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎల్ ఎఫ్ టీమ్ లీడర్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజ్ కృపాల్, ఆర్గనైజర్ నీరజ్, సంస్థ బృందం సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# బోధనలో సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి

### జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 28, ప్రభాత వార్త:**

పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పై రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి .ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ముఖ్యఅతిథిగా హాజరైశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ , కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ , జిల్లా ఎ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

### కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన కొత్తగూడెం మాజీ కౌన్సిలర్ భీమా శ్రీధర్ ,శ్రీవల్లి..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భీమా శ్రీధర్ ,శ్రీవల్లి లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. భుదవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో జరిగిన కార్యక్రమంలో వారు చేరారు. కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బిగ్ షాక్ తగిలింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా యాసంగి వరి సాగు



### తుదిదశకు చేరుకుంటున్న వరి నాట్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 28**

అశ్వాపురం మండలంలోని ప్రధాన చెరువుల కింద, వ్యవసాయ బోర్ల కింద, లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోనీ ఆయకట్టు రైతుల ఏసంగి వరి నాట్లు తుదిదశకు చేరుకుంటున్నాయి. మండలంలోని తుమ్మలచెరువు, గూడెపు చెరువు, గోదావరి నది ద్వారా ఏర్పడినటువంటి కుమ్మరిగూడెం పాములపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా మరియు కొన్ని ప్రాంతాల్లో బోర్ల ఆధారంగా అశ్వాపురం మండలంలో ఏసంగి వరి సాగు అవుతుంది. హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగులు నివసించే గౌతమీ నగర్ కాలనీ నుండి వచ్చే వేస్ట్ వాటర్ తో ఏర్పడ్డ చింతిర్యాల కాలనీ రహదారి సమీపంలో ఉన్న గూడెపు చెరువు కింద సుమారు 200 ఎకరాల ఆయకట్టు ఏసంగి సాగవుతుంది. తుమ్మలచెరువు, వెంకటాపురం, తదితర గ్రామ పంచాయతీలలో గల గ్రామాల్లో రైతులు తమ పంట పొలాల్లో ఉన్నటువంటి బోర్ల ఆధారంగా వాటి కింద వరి సాగు చేపట్టి నాట్లు పూర్తి చేసినారు. ఉమ్మడి అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీ లో హెవీ వాటర్ ప్లాంట్ నుండి వచ్చే వేస్ట్ వాటర్ తో, గోదావరి నది వద్ద నిర్మించిన కుమ్మరిగూడెం, పాములపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సుమారు 650 ఎకరాల లో రబీ వరి సాగవుతుంది. అలాగే మండలంలో ప్రసిదిధగాంచిన తుమ్మలచెరువు కింద నాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఈ సంవత్సరం తుమ్మల చెరువులో ఖరీఫ్ సాగు పూర్తయ్యే సరికి చెరువు లో 19.5 అడుగుల మేర నీళ్ల నిల్వ ఉండటంతో అధికారులు రైతులు సంయుక్త సమావేశం ఏర్పాటుచేసుకుని చదలవాడ కాలువ కింద 1100 ఎకరాలకు, ఊరవాయ కాలువ ఉప్పరగూడెం తూర కింద పరిసర ప్రాంతాల్లో 500 ఎకరాల ఆయకట్టు ఏసంగి వరి సాగు కు నీరందించాలని తీర్మానించుకుని సాగుకు సమాయత్తమైనారు. ఈ క్రమంలో ఈ ప్రాంత రైతులు నారు పోసుకొని గత 15 రోజుల నుండి వరి నాట్లు వేస్తున్నారు. ఇంకొక 10 రోజుల్లో నాట్లు పూర్తవుతాయని రైతులు చెపుతున్నారు. వరినాట్లు ముమ్మరం కావటంతో స్థానిక వ్యవసాయ కూలీలు సరిపో కపోవటంతో రైతులు ఆంధ్రా ప్రాంతం నుండి, తెలంగాణా లోని ఇతర పరిసర జిల్లాల నుండి ,ప్రాంతాల నుండి కూలీలను రప్పించుకుని నాట్లు వేయించటంతో వారికి కూడా ఉపాధి దొరుకుతుంది. నాట్లు తుది దశకు చేరుకుం టున్నా తుమ్మల చెరువులో నీళ్ళు రైతులు ఆశించిన స్థాయిలో నిల్వ ఉండటంతో ఏసంగి సాగుకు నీటి లభ్యత లో ఎటువంటి ధోకా ఉండదని ఆశాజనకం గా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మొత్తంగా సుమారు మండల వ్యాప్తంగా చెరువుల కింద, బోర్ల క్రింద, లిఫ్ట్ ఇరిగేషన్ ఇతరత్రా లభ్యమయ్యే నీటితో సుమారు 3000 ఎకరాల ఏసంగి వరి సాగవుతుంది. ఈ ఆయకట్టు పరిధి లో వరినాట్లు తుదిదశకు చేరుకుంటున్నాయి.

# కొనసాగుతున్న నామినేషన్ల దాఖలు ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, జనవరి 28 ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ ఉండగా, వాటిలో 106 వార్డులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. వీటిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) – 2, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) – 1 నామినేషన్లు ఉన్నట్లు వెల్లడించారు. ఇల్లందు మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను ఇప్పటివరకు 1 నామినేషన్ దాఖలైందని, ఈ నామినేషన్ బీజేపీ తరఫున నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లోని 60 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్లు దాఖలయ్యాయని, వీటిలో బీఆర్ఎస్ – 2, స్వతంత్ర అభ్యర్థి – 1 నామినేషన్ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తంగా జిల్లాలో ఇప్పటివరకు 7 నామినేషన్లు దాఖలయ్యాయని, వీటిలో బీజేపీ – 3, బీఆర్ఎస్ – 3, స్వతంత్ర అభ్యర్థులు – 1 కాగా, ఇతర రాజకీయ పార్టీల నుంచి ఇప్పటివరకు ఎటువంటి నామినేషన్లు దాఖలుకాలేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జనవరి 30, 2026 సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువు లోపు అవసరమైన పత్రాలతో నామినేషన్లు దాఖలు చేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.